
మహబూబ్‌నగర్ వార్త
నాగర్‌కర్నూల్ / వనపర్తి / జోగుళాంబ గద్వాల / నారాయణపేట



# ఉత్సాహంగా ఇన్నోవేషన్ పంచాయత్

- నూతన ఆవిష్కర్తలు, వ్యవస్థాపకలకు తోడ్పాటును అందిస్తూ ఐటీ టవర్‌లో నిర్వహణ
- ఉమ్మడి జిల్లా నుంచి 250 మంది ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలు, ఆవిష్కర్తలు హాజరు



**మహబూబ్‌నగర్,డిసెంబర్ 20, ప్రభాతవార్త:** రాష్ట్ర అంకుర వ్యవస్థను జిల్లాల్లో ఉన్న ఔత్సాహిక ఆవిష్కర్తలు, వ్యవస్థాపకులకు మరింత అందుబాటులోకి తీసుకువెళ్లే పనిలో భాగంగా తెలంగాణ ఇన్నోవేషన్ సెల్ 20 డిసెంబరు శనివారం మహబూబ్‌నగర్‌లోని ఐటీ టవర్ వేదికగా ఇన్నోవేషన్ పంచాయత్‌కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించింది. వనపర్తి, గద్వాల్, నారాయణపేట్, నాగర్‌కర్నూల్ మహబూబ్‌నగర్ జిల్లాల నుండి 250 మందికి పైగా ఔత్సాహిక పారిశ్రామికవేత్తలు, విద్యార్థులు గ్రామీణ ఆవిష్కర్తలు ఈ కార్యక్రమంలో పాలొన్నారు. ఈ కార్యక్రమానికి అడిషనల్ కలెక్టర్ శివేంద్ర ప్రతాప్ ముఖ్య అతిథిగా విచ్చేయగా..వారితో పాటు గిబిది సీఈఓ మెరాజ్ ఫహీమ్ మరియు వారి బృందం కూడా పాల్గొన్నారు. మహబూబ్‌నగర్ చుట్టుపక్కల జిల్లాల నుండి తరలివచ్చిన



ఔత్సాహిక పారిశ్రామికవేత్తలు, ఆవిష్కర్తలు ఈ సదస్సులో ఉత్సాహంగా పాల్గొన్నారు. నిధుల సేకరణ, వ్యాపార విస్తరణ మరియు మార్కెటింగ్ మెళకువలకు సంబంధించి తమకున్న సందేహాలను నిపుణులతో చర్చించి నివృత్తి చేసుకున్నారు. ఒక సాధారణ వాక్ఇన్ ప్లాట్‌ఫామ్‌గా రూపొందించబడిన ఈ వేదికపై, ఆవిష్కర్తలు తమ ప్రోటోటైప్‌లను ప్రదర్శించారు. తెలంగాణ అంకుర వ్యవస్థ నుండి 12 మంది మెంటార్లతో వ్యవసాయ, ఆరోగ్య, లైవ్లీహుడ్ రంగాల్లో వారి ఆలోచనలను పరిశీలించి,తగిన సూచనలుమరియు సలహాలను అందించారు. మంచి ఆలోచనలు ఉన్నవారు హైదరాబాద్‌కు దూరంగా ఉన్నామనే కారణంతో వెనుకబడకూడదన్నదే ఈ కార్యక్రమ ముఖ్య ఉద్దేశం. క్షేత్రస్థాయిలో మార్గదర్శకత్వం అందించడం ప్రభుత్వ సహకారాన్ని నేరుగా అందించడం ద్వారా రాష్ట్రంలోని ప్రతి మూలకు స్టార్టప్ సంస్కృతిని తీసుకెళ్లాలని లక్ష్యంగా పెట్టుకుంది. "ప్రోటోటైపింగ్, మార్కెట్ యాక్సెస్ మరియు ప్రొడక్ట్ డెవలప్‌మెంట్‌లో ఎన్నో సవాళ్లను ఎదుర్కొంటున్న ఆవిష్కర్తలు, వ్యవస్థాపకులకు... ఇబ్బందులను తొలగించి మీ విజయానికి కావాల్సిన సాంకేతిక మరియు వ్యూహాత్మక సహకారాన్ని అందించడానికి గిబిది సిద్ధంగా ఉందని మహబూబ్‌నగర్ జిల్లా అడిషనల్ కలెక్టర్ శివేంద్ర ప్రతాప్ తెలిపారు. ఇక్కడ ఉన్న వారందరికీ ఇది ఒక గొప్ప అవకాశమని,ఈ వనరులను పూర్తిస్థాయిలో వినియోగించుకోవాలని ఆయన సూచించారు. మీకున్న సందేహాలన్నింటినీ అడిగి తెలుసుకుని, తదుపరి కార్యాచరణపై స్పష్టత తెచ్చుకోమని సూచించారు.తెలంగాణ ఇన్నోవేషన్ సెల్ సీఈఓ మెరాజ్ ఫహీమ్ మాట్లాడుతూ "ఆవిష్కరణలు కేవలం పెద్ద నగరాలకే పరిమితం కాదని మహబూబ్‌నగర్‌లో నేడు కనిపిస్తున్న ఉత్సాహం నిరూపిస్తోంది. "ఇన్నోవేషన్ పంచాయత్" ద్వారా మేము జిల్లాల్లోకి వెళ్లి, మంచి ఆలోచనలు, ఆవిష్కరణలు ఉన్న ప్రతి ఒక్కరికీ తగిన గుర్తింపు లభించేలా చూస్తున్నాం. స్థానిక ఆవిష్కరణలు విజయవంతమైన వ్యాపారాలుగా ఎదగడానికి అవసరమైనశిక్షణ మరియు వనరులను మేము అందిస్తాం."ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారికి నిపుణులతో నేరుగా చర్చించే అవకాశం లభించింది. సాంకేతిక సమస్యల పరిష్కారం నుండి వ్యాపారాన్ని ఎలా విస్తరించాలనే అంశాలపై వారు అవగాహన పొందారు. వ్యవసాయ రంగంలో కొత్త పరికరాల నుండి పర్యావరణహిత ఇంధన వనరుల వరకు విభిన్నమైన ఆలోచనలను ఆవిష్కర్తలు ప్రదర్శించారు. తెలంగాణ ఇన్నోవేషన్ సెల్ గురించితెలంగాణ ఇన్నోవేషన్ సెల్ ప్రభుత్వంలోని ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ, ఎలక్ట్రానిక్స్ కమ్యూనికేషన్స్ విభాగం ద్వారా స్థాపించబడిన ఒక చొరవ. స్టేట్ ఇన్నోవేషన్ పాలసీ కింద 2017లో రూపొందించబడిన తెలంగాణ ఇన్నోవేషన్ సెల్ రాష్ట్రంలో ఆవిష్కరణలను ప్రోత్సహించి, వాటిని పెంపొందించడమే లక్ష్యంగా పెట్టుకుంది. రాష్ట్ర ప్రభుత్వ కార్యక్రమాలలో కీలక పాత్రధారులుగా ఆవిష్కర్తలు, స్టార్టప్‌లు, వ్యవస్థాపకులు మరియు ఆవిష్కరణ ఉత్ప్రేరకాలుగా ప్రాధాన్యతనిచ్చే సమగ్ర విధానంతో విభిన్నమైన ఆవిష్కరణ పర్యావరణ వ్యవస్థకు మద్దతునిస్తుంది.

# క్రీడా స్ఫూర్తిని కొనసాగిద్దాం

### మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి





బహుమతులు అందజేస్తున్న ఎమ్మెల్యే యెన్నం

**మహబూబ్‌నగర్, డిసెంబర్20,ప్రభాతవార్త:** క్రీడల ద్వారా యువతలో శారీరక దృఢత్వం, క్రమశిక్షణ, ఐక్యత పెంపొందుతాయని,అందుకే ప్రతి ఒక్కరూ క్రీడా స్ఫూర్తిని నిరంతరం కొనసాగించాలని మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి పిలుపునిచ్చారు. పట్టణ ప్రొఫెషనల్ ఫోటోగ్రాఫర్స్ అండ్ వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మహబూబ్‌నగర్ జిల్లా క్రీడా మైదానంలో నిర్వహిస్తున్న క్రికెట్ టోర్నమెంట్ రెండవ రోజు పోటీలను ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు.అంతకుముందు ఆయన క్రీడాకారులను పరిచయం చేసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, ఈ క్రికెట్ టోర్నమెంట్‌లో రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న వివిధ జిల్లాల నుంచి మొత్తం 16 జట్లు ఉత్సాహంగా పాల్గొనడం హర్షణీయమైన విషయం అని పేర్కొన్నారు. ఇలాంటి టోర్నమెంట్లు యువతలో దాగి ఉన్న క్రీడా ప్రతిభను వెలికి తీయడంలో కీలక పాత్ర పోషిస్తాయని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం క్రీడలకు అధిక ప్రాధాన్యత ఇస్తూ, మౌలిక సదుపాయాలు,శిక్షణ కేంద్రాల అభివృద్ధికి చర్యలు తీసుకుంటోందని తెలిపారు. క్రికెట్‌కు ఉన్న అపారమైన ఆదరణతో పాటు ఐపీఎల్ వంటి టోర్నమెంట్ల కారణంగా యువ క్రీడాకారులకు అవకాశాలు మరింతగా పెరిగాయని, సరైన శిక్షణతో కృషి చేస్తే ఉన్నత స్థాయికి చేరుకోవడం సాధ్యమేనని ఆయన స్పష్టం చేశారు. ప్రారంభమైనప్పటినుంచే టోర్నమెంట్‌లో జరుగుతున్న మ్యాచ్‌లు క్రీడాభిమానులను ఆకట్టుకునే విధంగా ఉత్కంఠభరితంగా,మంచి క్రీడాస్ఫూర్తితో కొనసాగుతున్నాయి. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహ్మారెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ ఆనంద్ గౌడ్,డిసిసి ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ, ప్రొఫెషనల్ ఫోటోగ్రాఫర్స్ వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు కుమ్మరి నరసింహ, జిల్లా కోశాధికారి బాలచందర్, పట్టణ అధ్యక్షుడు అంజియాదవ్, కార్యదర్శి రవికుమార్ యాదవ్, ఉపాధ్యక్షులు కరీం, ఉపాధ్యక్షులు తైద శీను, శ్రీనివాస్ రెడ్డి, మాజీ జిల్లా అధ్యక్షులు గంజి శ్రీనివాసులు,ముఖ్య సలహాదారులు రాఘవులు, రాముడు, సయ్యద్ నుసురత్, బాబా, వాజిద్, ముక్తదీర్ ,ఆర్గనైజర్స్, ఖదీర్, అయుబ్, అమీర్, వసీం, మల్లేష్, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఆహార నాణ్యత తనిఖీలు విస్తృతంగా చేపట్టాలి

- ప్రమాణాలు పాటించని హోటళ్లను సీజ్ చేయాలి
- నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, డిసెంబర్ 20 ప్రభాతవార్త:** ఆహార భద్రత ప్రమాణాలను పాటించని హోటల్స్, రెస్టారెంట్లు, షాపుల యజమానులపై చర్యలు తీసుకోవాలని నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ ఆహార ప్రమాణాల తనిఖీ అధికారులను ఆదేశించారు. శనివారం నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ అధ్యక్షతన నిర్వహించిన ఆహార భద్రత, ఆరోగ్యకరమైన ఆహారాలపై జిల్లా స్థాయి సలహా కమిటీ సమావేశాన్ని జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ నిర్వహించారు. జిల్లాలోని ప్రైవేటు, ప్రభుత్వ సంక్షేమ వసతి గృహాలు, ఇతర ఆహారం తయారు చేసే కేంద్రాల్లో నాణ్యత తనిఖీలు ఫుడ్ ఇన్‌స్పెక్టర్ విస్తృతంగా చేపట్టాలని కలెక్టర్ బాదావత్ సంతోష్ అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ ఆహార కల్తీ, నాసిరకమైన ఆహారం తయారు చేయటం పట్ల కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. జిల్లాలో కొన్ని హోటలలో నాన్





సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్

వెజ్ వెజిటేరియన్ ఆహార పదార్థాలను కలిపి తయారు చేస్తున్నట్లు ఫిర్యాదులు అందుతున్నాయని,ఆహార భద్రతవిషయంలో అనుబంధ శాఖల సమన్వయంతో కొన్ని బృందాలను నియమించుకోవాలని, వాటి ఆధ్వర్యంలో ముమ్మర తనిఖీలు నిర్వహించాలన్నారు -మిగతా4లో..

# బీద కుటుంబం నుంచి ఉన్నత శిఖరాలకు..

- హోమ్ గార్డ్ తిరుమలయ్య కూతురు డాక్టర్ జి. పావనికి ఉస్మానియాలో పీజీ సీటు
- అభినందించిన ఎస్పీ డి.జానకి ధరావత్



పావనిని సన్మానిస్తున్న ఎస్పీ జానకీ

**మహబూబ్‌నగర్ బ్యూరో, డిసెంబర్20, ప్రభాతవార్త:** మహబూబ్‌నగర్ జిల్లా హోమ్ గార్డ్ ఆర్గనైజేషన్ లో హెచ్‌జీవో 63 తిరుమలయ్య కూతురు జి. పావని కష్టపడి చదివి వైద్య రంగంలో విశేష ప్రతిభ కనబరచడం గర్వకారణంగా నిలిచారు. జి.పావని 2018 సంవత్సరంలో ఎంబీబీఎస్ ఏ కేటగిరిలో ఉస్మానియా ప్రభుత్వ వైద్య కళాశాలలో సీటు సాధించి, 2024లో ఎంబీబీఎస్‌ను విజయవంతంగా పూర్తి చేసుకున్నారు. అనంతరం నిర్వహించిన ఆల్ ఇండియా నీట్-పీజీ పరీక్షల్లో ఆల్ ఇండియా ర్యాంకు 4687 సాధించి, మళ్లీ ఉస్మానియా ప్రభుత్వ వైద్య కళాశాలలో పీజీ మెడికల్ సీటు (పీడియాట్రిక్) సంపాదించారు. బీద కుటుంబ నేపథ్యం నుంచి వచ్చినప్పటికీ పట్టుదల, కష్టశీలతతో ఉన్నత స్థాయికి చేరుకున్న జి.పావని తల్లిదండ్రులకు మాత్రమే కాకుండా జిల్లాకే గర్వకారణంగా నిలిచారు.ఈ సందర్భంగా మహబూబ్‌నగర్ జిల్లా ఎస్పీ డి.జానకి, పావనిని తన ఛాంబర్‌కు పిలిపించి ప్రత్యేకంగా సన్మానించి, జ్ఞాపికను బహుకరించారు. యువతకు ఆదర్శంగా నిలిచే విధంగా ఆమె సాధించిన విజయాలు ప్రశంసనీయమని ఎస్పీ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నగేష్, ఇందిరా అమ్మాయి తండ్రి తిరుమలయ్య ఉన్నారు.

# నల్లమల్ల అడవుల విశిష్టతలపై జ్ఞానేష్ కుమార్ ఆరా..

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, డిసెంబర్ 20 ప్రభాతవార్త:** నాగర్‌కర్నూల్ జిల్లా అమ్రాబాద్ నల్లమల్ల అడవుల్లో ఉన్న అపారమైన సహజ వనరులు, జలపాతాలు, వన్యమృగ సంపద ,శైవ క్షేత్రాలు, చారిత్రక కట్టడాలు,ఎకో టూరిజం అవకాశాలపై జాతీయ ఎన్నికల ప్రధాన అధికారి జ్ఞానేష్ కుమార్, జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్‌ను సమగ్రంగా వివరాలు అడిగి తెలుసుకున్నారు. శనివారం కుటుంబ సమేతంగా శ్రీశైల భ్రమరాంబ మల్లికార్జున స్వామి అమ్మవార్లను దర్శించుకున్న జ్ఞానేష్ కుమార్ శ్రీశైలం నుంచి హైదరాబాద్ తిరుగు ప్రయాణంలో భాగంగా నాగర్‌కర్నూల్ జిల్లా అమ్రాబాద్ మండలం మున్ననూరులోని తెలంగాణ టూరిజం మృగవాణి గెస్ట్ హౌస్‌లో కాసేపు విరామం తీసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన జిల్లాలోని సహజ అటవీసంపదపై స్థానిక అధికారులతో చర్చించారు. జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్‌తో పాటు జిల్లా ఎస్పీ డాక్టర్ సంగ్రామ్ సింగ్ జీ పాటిల్, జిల్లా అటవీ శాఖ అధికారి రేవంత్ చంద్ర పాల్గొన్నారు. నల్లమల్ల అమ్రాబాద్ టైగర్ రిజర్వ్ ఫారెస్ట్ పరిధిలో ఉన్న వన్య ప్రాణులు,అడవుల సంరక్షణకు తీసుకుంటున్న చర్యలు, జీవ వైవిధ్య పరిరక్షణ కార్యక్రమాలు, అటవీ ప్రాంతాల్లో ఎకో టూరిజం అభివృద్ధి ప్రణాళికలపై అధికారులు జాతీయ ఎన్నికల ప్రధాన అధికారికి వివరించారు.జిల్లాలో బూత్ స్థాయి అధికారుల పర్యవేక్షణలో కొనసాగుతున్న ఓటర్ల నమోదు ప్రక్రియ, ఓటరు జాబితాల శుద్ధి, ఎన్నికల నిర్వహణకు తీసుకుంటున్న ముందస్తు ఏర్పాట్లపై కూడా కలెక్టర్ వివరించారు. పారదర్శకమైన ఎన్నికల నిర్వహణకు జిల్లా యంత్రాంగం తీసుకుంటున్న చర్యలను ఆయన వివరించారు.నల్లమల్ల అమ్రాబాద్ ఎకో ఫారెస్ట్ ఆధ్వర్యంలో రూపొందించిన ప్రత్యేక జ్ఞాపికను జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ జాతీయ ఎన్నికల ప్రధాన అధికారి జ్ఞానేష్ కుమార్‌కు అందజేశారు. ఈ సందర్భంగా జ్ఞానేష్ కుమార్ మాట్లాడుతూ, నల్లమల్ల అటవీ ప్రాంతాల సహజ అందం, జీవ వైవిధ్యం, పర్యాటక అవకాశాలు తనను ఎంతో ఆకట్టుకున్నాయని తెలిపారు. ఈ పర్యటన తనకు ఎంతో సంతృప్తిని ఇచ్చిందని పేర్కొంటూ, సమన్వయంతో పని చేస్తున్న జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీతో పాటు అటవీ శాఖ అధికారులకు ఆయన అభినందించారు.



నల్లమల్ల అడవుల విశిష్టతలపై జిల్లా కలెక్టర్‌తో ఆరా తీస్తున్న జ్ఞానేష్ కుమార్

# రహదారి భద్రత పాటిస్తే ప్రమాదాల నివారణ సాధ్యం

- జనవరి 1 నుంచి 31వ తేదీ వరకు జాతీయ రహదారి భద్రతా మాసోత్సవాలు
- ప్రజలకు రోడ్డు భద్రతపై విస్తృత అవగాహన కల్పించాలి
- వీసీలో రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్





వీసీలో మాట్లాడుతున్న రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, పాల్గొన్న జిల్లా అధికారులు



**వనపర్తి, డిసెంబరు 20 ప్రభాతవార్త:** వాహనదారులందరూ రహదారి భద్రత నియమాలు పాటిస్తే రోడ్డు ప్రమాదాల నివారణ సాధ్యమవుతుందని, కాబట్టి వాహనదారులకు రహదారి భద్రతపై విస్తృత అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. రాష్ట్రంలో జనవరి 1 నుంచి 31వ తేదీ వరకు నిర్వహించనున్న జాతీయ రహదారి భద్రతా మాసోత్సవాలపై శనివారం రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, రవాణా శాఖ ప్రత్యేక కార్యదర్శి వికాస్ రాజ్ తో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్‌లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి వనపర్తి జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్ నుంచి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి సంబంధిత జిల్లా శాఖల అధికారులతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ గతంలో తెలంగాణలో రోడ్డు భద్రతా వారోత్సవాలు నిర్వహించేవారని, ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత రహదారి భద్రతా మాసోత్సవాలను నిర్వహిస్తు ప్రజలకు రోడ్డు భద్రతపై విస్తృత అవగాహన కల్పిస్తోందని చెప్పారు. వాహనదారులందరూ రహదారి భద్రత నియమాలు పాటిస్తే రోడ్డు ప్రమాదాల నివారణ సాధ్యమవుతుందని అన్నారు. కాబట్టి వాహనదారులకు జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాల్లో భాగంగా రహదారి భద్రత పై విస్తృత అవగాహన కల్పించాలని సూచించారు. జిల్లాల్లో తప్పనిసరిగా రోడ్ సేఫ్టీ మీటింగ్స్ నిర్వహిం చాలన్నారు. పాఠశాలల్లో, కాలేజీ లలో విద్యార్థులకు ట్రాఫిక్ నిబంధనలు, హెల్మెట్ ధరించడం, సీట్ బెల్ట్ పెట్టుకోవడం, స్పీడ్ డ్రైవింగ్ సహాఅన్ని అంశాలపై అవగాహన కల్పించాలన్నారు. రాష్ట్రంలో సగటున రోజుకు రోడ్డు ప్రమాదాల కారణం గా 20 మంది మరణిస్తున్నారన్నారు. అవగాహన ద్వారా ఒక్క రోడ్డు ప్రమాదాన్ని నివారించినా ఆ కుటుంబానికి వెలుగులు నింపినట్లే అన్నారు. కాబట్టి ప్రతి జిల్లాలో పెద్ద ఎత్తున రోడ్డు భద్రతా మాసోత్సవాలను నిర్వహించి ప్రజలను, విద్యార్థులను, యువతను, వాలంటీర్ ఆర్గనైజషన్ వారిని భాగస్వామ్యం చేసి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కలెక్టర్ మాట్లాడుతూ వాహనదారులందరూ రహదారి భద్రత నియమాలు పాటిస్తే రోడ్డు ప్రమాదాల నివారణ సాధ్యమవుతుందని, కాబట్టి వాహనదారులకు రహదారి భద్రత పై విస్తృత అవగాహన కల్పించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. జిల్లాలో ప్రతిఒక్కరికి రోడ్డు భద్రతపై అవగాహన కల్పించి జనవరి 1నుంచి 31వ తేదీ వరకు నిర్వహించనున్న జాతీయ రహదారి భద్రతా మాసోత్సవాలను విజయవంతం చేయాలని సూచించారు. సమావేశంలో ఆర్అండ్‌బి ఈఈ దేశ్యా నాయక్, డిటీఓ మానస, డిఎంహెచ్‌ఓ సాయినాథ్ రెడ్డి, పంచాయత్ రాజ్ ఈఈ మల్లయ్య, ఐఆర్ఎడి డిఆర్ఎం మురళి కృష్ణ, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కల్వకుర్తి మున్సిపాలిటీ అభివృద్ధికి ప్రత్యేక నిధులు

- కల్వకుర్తి మున్సిపాలిటిని ఆదర్శ మున్సిపాలిటిగా తీర్చిదిద్దుతా..
- కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి
- 66 మంది లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు పత్రాలు పంపిణీ



ఇందిరమ్మ లబ్ధిదారులకు ప్రొసిడింగ్‌లు అందజేస్తున్న ఎమ్మెల్యే

**కల్వకుర్తి, డిసెంబర్ 20 ప్రభాతవార్త:** కల్వకుర్తి మున్సిపాలిటి అభివృద్ధికి ప్రత్యేక నిధులు కేటాయించి కల్వకుర్తి మున్సిపాలిటిని అన్ని రంగాల్లో అభివృద్ధి పరిచి మున్సిపాలిటిని రాష్ట్రంలోనే ఆదర్శ మున్సిపాలిటిగా తీర్చిదిద్దుతానని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి పేర్కొన్నారు. కల్వకుర్తి పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి మాట్లాడుతూ ఇప్పటి వరకు రూ.58 కోట్ల 6లక్షలు, అవే కాకుండా అదనంగా రూ.15 కోట్ల ముఖ్యమంత్రి రేవంత్ సహకారంతో మంజూరు చేసినఅందులో సూమరు 4కోట్ల పనులకు టెండర్లు పిలిచినట్లు తెలిపారు. కల్వకుర్తి నుంచి కుర్మిద్ద తండా వరకు రూ.2 కోట్ల 75 లక్షలతో బిటి రోడ్డు పనులకు ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి భూమి పూజ చేశారు. ఆదే విధంగా మున్సిపాలిటిలో పది ప్రభుత్వ పాఠశాలల్లో మౌళిక సదుపాయాల కల్పన కోసం ఒక్కో పాఠశాలకు రూ.10 లక్షల చొప్పున నిధులు మంజూరు చేసి అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే భూమి పూజ చేశారు. అనంతరం క్యాంపు కార్యాలయంలో మున్సిపాలిటికి చెందిన 66 మంది లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు పత్రాలను పంపిణీ చేశారు. ఇందిరమ్మ ఇళ్లు లబ్ధిదారుల 600 స్క్వేర్ ఫీట్‌లలో నిబంధనల ప్రకారం ఇళ్లు నిర్మించుకోవాలి నిధులు సిద్దంగా ఉన్నాయని, గత ప్రభుత్వంలో డబుల్ బెడ్ రూం, ఇళ్ల కోసం ఎదురు చూశారని, ఇప్పుడు అడిగేది అలస్యం నిజమైన అర్హత కలిగిన వారికి ప్రాముఖ్యత ఇచ్చి అందిస్తున్నామన్నారు.100 పడకల ఆసుపత్రి పనులు చురుగ్గా నడుస్తున్నాయన్నారు. సీ సీ రోడ్డు పనులు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీలు పనులు చేపట్టినట్లు తెలిపారు. లబ్ది పొందిన వాళ్ళు కాంగ్రెస్ పార్టీకి అండగా మద్దతుగా నిలిచి సహకారం అందించాలని కోరారు. రెండు ప్రధాన కూడళ్లలో అనుకరణ కోసం నిధులు మంజూరు చేసినట్లు తెలిపారు. కొట్ర చౌరస్తా నుంచి హైదరాబాద్ చౌరస్తా వరకు 4వరుసల రోడ్డు పనులు ప్రారంభమయ్యాయని, త్వరలోనే పూర్తి చేసి కల్వకుర్తి వాసులకు ప్రయాణికులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ మహ్మద్ షేక్, పొల్యూషన్ కంట్రోల్ బోర్డు సభ్యులు ఠాకూర్ బాలాజీ సింగ్, మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్ కుమార్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు కాయితీ విజయ్ కుమార్‌రెడ్డి, పట్టణ అధ్యక్షులు చిమ్ముల శ్రీకాంత్‌రెడ్డి, జిల్లా నాయకులు శ్రీనివాస్‌రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ రమాకాంత్ రెడ్డి,మాజీ కౌన్సిలర్‌లు, కొత్తగా ఎన్నికైన సర్పంచులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పుటాన్ దొడ్డి ఉపసర్పంచ్ ఎన్నికను రద్దు చేయాలి

- జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేసిన వార్డ్ మెంబర్లు

**ఇటిక్యాల డిసెంబర్ 20,ప్రభాతవార్త:** ఉమ్మడి మండలంలో ని కొత్త ఎర్రవల్లి మండల పరిధిలోని పుట్టాను దొడ్డి గ్రామంలో 10 వార్డులు ఉండగా ఈనెల 17వ తేదీన జరిగిన సర్పంచ్, వార్డు మెంబర్లకు ఎన్నికలు జరిగాయి. ఉపసర్పంచ్ ఎన్నికకు వార్డు మెంబర్ల ఫోరం లేకున్నా పంచాయతీ ఎన్నికల ప్రెసిడెంట్ అధికారి ఉపసర్పంచ్‌కు నలుగురు వార్డు మెంబర్లు హాజరు కాగా అందులో ఒకరిని ఉపసర్పంచ్‌గా ఎన్నిక చేశారని ఆ ఎన్నికను రద్దు చేయాలని శనివారం జిల్లా కలెక్టర్ కు కాంగ్రెస్ పార్టీ మద్దతుతో గెలిచిన వార్డు మెంబర్లు ఫిర్యాదు చేశారు.. వాస్తవంగా నిబంధనల ప్రకారం ఐదుగురు వార్డు నెంబర్లు, ఒక సర్పంచ్, కలుపుకొని ఫోరం ఏర్పాటవుతుంది. కానీ ఆ విధంగా ఉప సర్పంచ్ ఎన్నికను నిర్వహించకుండా రిటర్నింగ్ అధికారి అక్కడున్నవార్డు మెంబర్లలోనే ఒకరిని ఉపసర్పంచ్‌ను ఎన్నిక చేశారని అందుకనిబంధనలకు విరుద్ధంగాఎన్నిక చేసిన ఉపసర్పంచ్ ఎన్నికను రద్దుచేసి తిరిగి కాంగ్రెస్ పార్టీ మద్దతుతో బలపరిచిన ఐదుగురు వార్డు మెంబర్లు ఉన్న మెజార్టీ ప్రకారం తిరిగి ఎన్నిక చేసే విధంగా చర్యలు తీసుకోవాలని ఐదుగురు వార్డ్ మెంబర్లు జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేశారు.

# 108 మాత శిశు అంబులెన్స్ సేవలు వినియోగించుకోవాలి

**నారాయణ పేట డిసెంబర్20 ప్రభాతవార్త:** నారాయణపేట జిల్లాలోని వివిధ మండలాల గ్రామాల్లో నివసిస్తున్న ప్రజలు, అత్యవసర పరిస్థితుల్లో అప్పుడే పుట్టిన నవజాత శిశువులకు లేదా చిన్న పిల్లలకు ఆరోగ్య సమస్యలు తలెత్తినప్పుడు వెంటనే 108కు ఫోన్ చేసి మాత, శిశు అంబులెన్స్ సేవలను వినియోగించుకోవాలని జిల్లా సూపర్‌వైజర్ రాఘవేంద్ర ఒక ప్రకటనలో తెలిపారు. అత్యవసర సమయంలో మాత-శిశు అంబులెన్స్‌లో వెంటిలేటర్ సదుపాయం, ఇంక్యుబేటర్, ఆక్సిజన్ సౌకర్యం, అవసరమైన మందులు ఉండటంతో పాటు, శిక్షణ పొందిన ఎమర్జెన్సీ మెడికల్ టెక్నీషియన్ కూడా అందుబాటులో ఉంటారని ఆయన తెలిపారు.ఈ అంబులెన్స్ ద్వారా రోగులను మహబూబ్‌నగర్ ప్రభుత్వ ఆసుపత్రి లేదా హైదరాబాద్ నిలోఫర్ ప్రభుత్వ ఆసుపత్రికి ఉచితంగా తరలిస్తారని పేర్కొన్నారు.

# నంబర్ ప్లేట్లు లేని వాహనాలపై ఉక్కుపాదం



**వనపర్తి, డిసెంబరు 20 ప్రభాతవార్త:** రోడ్డు రోడ్డు ప్రమాదాల నివారణలో భాగంగా శనివారం రోజు వనపర్తి జిల్లా ఎస్పీ సునిత రెడ్డి ఆదేశాల మేరకు వనపర్తి ట్రాఫిక్ ఎస్పై సురేందర్ ఆధ్వర్యంలో ట్రాఫిక్ పోలీసులు ప్రత్యేక తనిఖీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ స్పెషల్ డ్రైవ్‌లో నంబర్ ప్లేట్లు లేకుండా తిరుగుతున్న వాహనాలపై కఠినంగా చర్యలు చేపట్టారు. వనపర్తి పట్టణంలోని ప్రధాన కూడళ్ల వద్ద నంబర్ ప్లేట్లు లేని వాహనాలను ఆపి, వాహనదారులకు రోడ్డు భద్రతపై అవగాహన కల్పిస్తూ కౌన్సిలింగ్ నిర్వ హించారు. ఈ సందర్భంగా సుమారు 40 నంబర్ ప్లేట్లు లేని వాహనాలను గుర్తించి, కౌన్సిలింగ్‌తో పాటు జరిమానా విధించినట్లు ట్రాఫిక్ ఎస్పై తెలిపారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ ఎస్పై మాట్లాడుతూ నంబర్ ప్లేట్లు లేని వాహనాలు రోడ్డు ప్రమాదాలకు మాత్రమే కాకుండా చైన్ స్నాచింగ్, దొంగత నాలు వంటి నేరాలకు కూడా వినియోగిస్తున్న ఘటనలు పెరుగుతున్నాయని పేర్కొన్నారు. అటువంటి నేరాలకు అడ్డుకట్ట వేయడం, ప్రజల భద్రతను కాపాడడం కోసమే ఈ స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తున్నామని స్పష్టం చేశారు. రోడ్డు ప్రమాదాలనివారణే ప్రధాన లక్ష్యంగా పోలీసులు చేపట్టే కార్యక్ర మాలకు పట్టణ ప్రజలందరూ సహకరించాలని ట్రాఫిక్ పోలీసులు విజ్ఞప్తి చేశారు.వాహనదారులు తప్పనిసరిగా చట్టబద్ధమైన నంబర్ ప్లేట్లుఅమర్చు కుని ప్రయాణించాలని సూచించారు. ఈ స్పెషల్ డ్రైవ్‌లో వనపర్తి ట్రాఫిక్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



రోడ్డుపై ఎగిసిపడుతున్న తెల్లటి దుమ్ము



లారీ, టిప్పర్లను అడ్డుకున్న గ్రామస్తులు

## వానపోయి.. దుమ్ము వచ్చే..

**దేవరకద్ర,డిసెంబరు 20 ప్రభాతవార్త:** కౌకుంట్ల మండల కేంద్రంలోని పుట్టపల్లి రైల్వే గేట్ వరకు రోడ్డు వర్షాకాలం అంతా గోతులతో ఇబ్బంది పడిన వాహనదారులు, ఇప్పుడు దుమ్ము, దూళితో అవస్థలు పడుతున్నారు.ఈ రోడ్డు నుండి లారీలు, టిప్పర్లు వెళ్లడంతో రోడ్డు అధ్వానంగా మారింది. వాహనదారులు వెళ్లేటప్పుడు పెద్ద ఎత్తున దుమ్ము ,ధూళి ఎగిసిపడుతుంది. అదేవిధంగా రోడ్డు పక్కన ఉన్న ఇండ్లకు దుమ్ము ధూళి చేరి రోగాల బారిన పడుతున్నారు. ఈ సందర్భంగా శనివారం పుట్టపల్లి గ్రామస్తులు వాహనదారులు లారీ, టిప్పర్‌లను అడ్డుకున్నారు. ఆర్అండ్‌బి అధికారులు, రైల్వే అధికారులు వెంటనే ఈ సమస్యను త్వరగా పరిష్కరించకపోతే పెద్ద ఎత్తున టిప్పర్లు, లారీలను ఆపి రోడ్డుపై ధర్నాకు దిగుతామన్నారు.

## 23న జిల్లాలో గవర్నర్ పర్యటన

**గద్వాల టౌన్ డిసెంబర్20, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ డిసెంబర్ 23, 2025 మంగళవారం రోజున జోగులాంబ గద్వాల జిల్లాలో పర్యటించనున్నట్లు జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. గవర్నర్ గారు మంగళవారం ఉదయం 11:30 గంటలకు అలంపూర్ శ్రీ జోగులాంబ దేవి ఆలయానికి చేరుకొని,అష్టాదశ శక్తిపీఠాలలో 5వ శక్తిపీఠమైన శ్రీ జోగులాంబ అమ్మవారిని మరియు శ్రీ బాల బ్రహ్మేశ్వర స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజా కార్యక్రమాలలో పాల్గొంటారు. అనంతరం గవర్నర్ గారు మధ్యాహ్నం 1:10 గంటలకు జోగులాంబ గద్వాల జిల్లా కలెక్టరేట్ కు చేరుకొని, జిల్లా యంత్రాంగంతో సమావేశం నిర్వహిస్తారని తెలిపారు.ఈ సందర్భంగా జోగులాంబ గద్వాల జిల్లా నుండి రాష్ట్ర,జాతీయ స్థాయి లలో అవార్డులు పొందిన ప్రముఖ రచయితలు, కళాకారులు, మేధావులతో పరస్పర సంభాషణ కార్యక్రమంలో గవర్నర్ పాల్గొంటారని తెలిపారు.

## కామ్రేడ్ జి శ్రీనివాస్ స్ఫూర్తితో కార్మికుల హక్కులకై ఉద్యమాలకు సిద్ధం కావాలి




**అమరచింత డిసెంబర్20, ప్రభాతవార్త:** కార్మికుల హక్కుల కై నిరంతరం ఉద్యమాలు చేసిన కామ్రేడ్ జి శ్రీనివాస్ స్ఫూర్తితో కార్మికులు హక్కుల సాధనకై ఉద్యమాలకు సిద్ధం కావాలని సిపిఎం మండల కార్యదర్శి, జిఎస్ గోపి, సిపిఎం జిల్లా నాయకులు బి వెంకటేష్, అజయ్, రాజు, రాఘ వేంద్ర కార్మికులకు పిలుపునిచ్చారు. కార్మిక ఉద్యమ నేత కామ్రేడ్ జి శ్రీనివాస్ 27 వర్ధంతి సంద ర్భంగా శనివారంఅమరచింత మండల కేంద్రంలోని సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో రాజీవ్ గాంధీ చౌరస్తా నుండి కామ్రేడ్ జి శ్రీనివాస్ స్తూపం వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, కార్మికులకు కనీస వేతనం అమలు చేయాలని అనేక ఏళ్లుగా ఉద్యమాలు చేసి బీడీ కార్మికులకు పిఎఫ్, ఈఎస్ఐ వేతనాల పెంపు కోసం పోరాటాలు నిర్వహించి బీడీ కార్మికులకు ఆదర్శంగా నిలిచారని వారుఅన్నారు. కేంద్రప్రభుత్వం కార్మికహక్కుల చట్టాలను రద్దుచేసి కార్మికుల కు నష్టం జరిగే నాలుగు లేబర్ కూడా అమలు చేసిందని వారు అన్నారు. అలాగే కేంద్ర ప్రభుత్వం మహాత్మా గాంధీ ఉపాధి హామీ పథకాన్ని నిర్వర్యం చేయడానికి పార్లమెంటులో పేరు మార్పుకు కుట్ర పందుతుందని వారు అన్నారు. కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న కార్మిక విధానాలకు వ్యతిరేకంగా కార్మికులుఐక్య ఉద్యమాలకు సిద్ధం కావాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్ర మంలో సిపిఎం నాయకులు గోపాల్, బుచ్చన్న, శ్యాంసుందర్, శంకర్, రఘు, కర్ణాకర్, ప్రభాకర్, సేమ్, రాము, శ్రీను, వెంకటేష్, ఫయాజ్, రవి తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ



విద్యార్థులే ఉపాధ్యాయులైన దృశ్యం


**దేవరకద్ర,డిసెంబరు 20 ప్రభాతవార్త:** రేపటి రథసారథులు విద్యార్థులే అని పాఠశాల ప్రిన్సిపల్ నిరంజన్‌రెడ్డి అన్నారు. దేవరకద్ర మండలం,దోకూర్ గ్రామ సమీపంలో తపోవన్ ఉన్నత పాఠశా లలో విద్యార్థులు స్వయం పరిపాలన దినోత్సవం ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఉపాధ్యాయులుగా మారి తోటి విద్యార్థులకు విద్యాబోధన చేసి పలువురిని ఆకట్టుకు న్నారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్‌గా జనని, వైస్ ప్రిన్సిపల్‌గా నవీన, ఎంఈఓ సౌమ్య, డిప్యూటీ ఎంఈఓ గా కరుణ, డీఈవో గా స్వాతి, డిప్యూటీ డీఈవోగా అనూష, కలెక్టర్ గా సంగీత, డిప్యూటీ కలెక్టర్ గా వైష్ణవి, కరస్పాండెంట్‌గా మౌనిక, అకౌంటెంట్ గా బాలకృష్ణ, అటెండర్ లు మదన్, గౌతమ్, 50 మంది విద్యార్థులు ఉపాధ్యాయులుగా బాధ్యతలు నిర్వహించారు. అనంతరం తపోవన్ పాఠశాల ప్రిన్సిపల్ వర్కుట్టి నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ ఎప్పుడు పుస్తకాలతో కుస్తీపడే విద్యార్థులకు ఇలాంటి కార్యక్రమాలతో ఊరటలభిస్తుందని, విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలను మెరుగుపరిచేందుకు స్వయం పరిపాలనదినోత్సవం చక్కగా ఉపయోగపడుతుందన్నారు. విద్యార్థు ల్లో దాగిఉన్న సృజనాత్మకత వెలికి తీసేందుకు ఇలాంటివి ఉపకరిస్తాయన్నారు. తదనంతరం ప్రతిభ కనబరిచిన వారికి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ నిరంజన్ రెడ్డి,ఉపాధ్యాయులు చంద్రయ్య, నరసింహులు, రవి, శ్రీనివాసులు, ఇక్బాల్ పాషా, తిరుపతయ్య, కురుమూర్తి, నాగరాజు, అనురాధ, ఉమా, సబిహ బేగం, పావని, సరిత, అనిత, భవాని, స్వప్న, శిరీష, కరిష్మా, మౌనిక, లత, గౌతమి, పాల్గొన్నారు.

## రేపు సర్పంచుల ప్రమాణ స్వీకారం

**ఉప్పునుంతల, డిసెంబరు 20 ప్రభాతవార్త:** ఇటీవల జరిగిన గ్రామపంచాయతీ ఎన్నికల్లో గెలుపొందిన సర్పంచులకు, ఉప సర్పంచులకు, వార్డు సభ్యులకు రేపు సోమవారం ఉదయం 11 గంటలకు ప్రమాణ స్వీకారం కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఎంపీడీఓ వరుణ్ తేజ తెలిపారు. మండలంలో 27 గ్రామపంచాయతీ సర్పంచులకు అన్ని గ్రామాల్లో గ్రామపంచాయతీ కార్యాలయ వద్ద ప్రమాణ స్వీకారోత్సవం వారికి కేటాయించిన ప్రత్యేక అధికారులచే ఉన్నందున మండలంలోని సర్పంచులు, ఉప సర్పంచులు, వార్డు సభ్యులు, నాయకులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమం విజయవంతం చేయాలని ఎంపీడీఓ వరుణ్ తేజ కోరారు.

## ఎంపీడీవో కార్యాలయం ఎదుట సిపిఎం ధర్నా

**ఆత్మకూర్ డిసెంబర్ 20, ప్రభాతవార్త:** మండల కేంద్రమైన ఆత్మకూరు పట్టణంలోని ఎంపీడీవో కార్యాలయం ముందు శనివారం రోజు సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ధర్నాలు ద్వేషించి సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ఎస్ రాజు ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు ప్రసాద్ తదితరులు మాట్లాడుతూ కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం గాంధీని చంపిన ఘర్సేలకు మద్దతు పలుకుతూ మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకాన్ని రద్దు చేసేందుకు కుట్టలుపడుతుందని వారుతీవ్రస్థాయిలో ఆరోపించారు.2005 సంవత్సరంలో వాపక్షాల మద్దతుతో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని యధావిధిగా కొనసాగించాలని ఈ పథకంలో కేవలం కూలీలకు మాత్రమే పనులు కల్పిం చాలని కానీ యంత్రాలకు అవకాశం కల్పిస్తూ రూపొందించిన ఈ చట్టాన్ని తక్షణమే రద్దు చేయాలని వారు విజ్ఞప్తి చేశారు. అనంతరం ఆత్మకూరు ఎంపీడీవో శ్రీపాదకు వినతిపత్రం సమర్పించారు.సిపిఎం నాయకులు రంగన్న కిష్టన్న తదితలతో పాటుగా పలువురు వ్యవసాయ కూలీలు పాల్గొన్నారు.




# సర్పంచుల గెలుపులో అత్యధికం..అత్యల్పం

- బీఆర్ఎస్ బలపరిచిన అభ్యర్థి అన్నాసాగర్ సర్పంచిగా ఆల అత్యధికంగా 764 ఓట్ల మెజార్టీ
- అత్యల్పంగా రెండు ఓట్ల తేడాతో బీఆర్ఎస్ బలపరిచిన అభ్యర్థి ఆర్ చంద్రకళ శేర్పల్లి(హెచ్) సర్పంచిగా గెలుపు
- కాంగ్రెస్ బలపరిచిన అభ్యర్థి కొత్తమొల్గర సర్పంచిగా ఎం వెంకటేష్ అత్యధికంగా 630ఓట్ల మెజార్టీతో గెలుపు
- అత్యల్పంగా 24ఓట్ల తేడాతో కాంగ్రెస్ బలపరిచిన అభ్యర్థి తాళ్లగడ్డ సంజీవరెడ్డి సర్పంచిగా గెలుపు
- అత్యల్పంగా 9ఓట్ల తేడాతో బీఆర్ఎస్ బలపరిచిన అభ్యర్థి గొడుగు గంగమ్మ కొత్తూర్ సర్పంచిగా గెలుపు



764ఓట్ల మెజార్టీతో టాపర్‌గా నిలిచిన అన్నాసాగర్ సర్పంచి ఆల శ్రీకాంత్‌రెడ్డి



630ఓట్ల మెజార్టీతో టాపర్‌గా గెలిచిన కొత్త మొల్గర సర్పంచి ఎం వెంకటేష్

**భూత్పూర్, డిసెంబర్20, ప్రభాతవార్త:** మూడో విడత గ్రామ పంచాయతీ ఎన్నికల్లో గెలిచిన సర్పంచులు కొందరు అత్యధిక మెజార్టీతో విజయం సాధించగా,మరికొందరు అత్యల్ప ఓట్లతో గట్టెక్కారు.భూత్పూర్ మండలంలో మూడో విడతగా ఈ నెల 17న జరిగిన సర్పంచి,వార్డు సభ్యుల ఎన్నికల్లో అధికారపార్టీ కాంగ్రెస్, ప్రతిపక్ష పార్టీ బీఆర్ఎస్ బలపరిచిన అభ్యర్థులు సర్పంచులుగా గెలిచారు.వివారల్లోకి వెళితే భూత్పూర్ మండలంలో మొత్తం 19 గ్రామపంచాయతీలు, 174వార్డు సభ్యులకు ఎన్నికలు నిర్వ హించాల్సి ఉండగా, ఐదు గ్రామపంచాయతీల(ఏవీఆర్‌కాలనీ, భట్టుపల్లి,తాటికొండ,చౌలతండా,పెద్దతండా)ఏకగ్రీవమయ్యాయి.ఏవీ ఆర్‌కాలనీ జీపీ నుంచి సర్పంచిగా పాత్లావత్ తారునాయక్, భట్టు పల్లి జీపీ నుంచి సర్పంచిగా లక్ష్మమ్మ,చౌలతండా జీపీ నుంచి సర్పంచిగాకొర్రమణి,తాటికొండ జీపీ నుంచి సర్పంచిగా కల్పనారెడ్డి, పెద్దతండా జీపీ నుంచి సర్పంచిగా ఉడుత్యావత్ సుశీల)లతో పాటు 44మంది వార్డు సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.సర్పంచులలో మండలంలోని అన్నాసాగర్ నుంచి అత్యధికంగా 764ఓట్ల మెజార్టీ తో బీఆర్ఎస్ బలపరిచిన అభ్యర్థి ఆల శ్రీకాంత్‌రెడ్డి సర్పంచిగా ఎన్నికై మండలంలోనే టాపర్ సర్పంచిగా నిలిచారు.ఇదే పార్టీ తాట పర్తి సర్పంచిగా బలపరిచిన మాజీ సర్పంచి ఫసియొద్దీన్ సతీమణి హబీబునిస్సాబేగం 542 ఓట్ల మెజార్టీతో రెండవ స్థానంలో నిలిచారు.మద్దిగట్లలో నత్తి సురేష్ 354ఓట్ల మెజార్టీతో బీఆర్ఎస్ బలపరిచిన అభ్యర్థులు సర్పంచిగా గెలిచి మూడోస్థానంలో ఉన్నారు. ఇక అత్యల్పంగా కేవలం రెండు ఓట్ల తేడాతో శేర్పల్లి(హెచ్)బీఆర్ఎస్ బలపరిచిన అభ్యర్థిగా రాచమోని చంద్రకళ సర్పంచిగా గెలుపొందారు.కొత్తూరు జీపీకి సర్పంచిగా బీఆర్ఎస్ బలపరిచిన అభ్యర్థి గొడుగు గంగమ్మకేవలం 9ఓట్లతేడాతో సర్పంచిగా గట్టెక్కా రు. బీఆర్ఎస్ బలపరిచిన అభ్యర్థి రావులపల్లి సర్పంచిగా కేవలం 35ఓట్ల మెజార్టీతో తౌండశ్రీశైలం విజయం సాధించారు. ఇదే పార్టీ బలపరిచిన సర్పంచి అభ్యర్థి లంబడికుంటతండా నుంచి ఎస్ మాన్యనాయక్ 71ఓట్ల మెజార్టీతో గెలిచారు.ఇక అధికార పార్టీ కాంగ్రెస్ బలపరిచిన అభ్యర్థి కొత్తమొల్గర జీపీకి సర్పంచిగా మున్నూరుకాపు మలిశెట్టి వెంకటేష్ అత్యధికంగా 630ఓట్ల మెజార్టీతో విజయం సాధిం చారు.వెంకటేష్ క్రితం సర్పంచి ఎన్నికల్లో కేవలం రెండు ఓట్లతోనే ఓటమి పాలయ్యారు.పట్టువదలని విక్రమార్కుడిలా ఈ సారి సర్పంచి ఎన్నికల్లో కాంగ్రెస్ బలపరిచిన అభ్యర్థులలో అగ్రస్థానంలో నిలిచి కొత్తమెల్గర సర్పంచిగా గెలిచారు. కాంగ్రెస్ రెబల్‌గాబరిలో నిలిచి అత్య ధికంగా 657ఓట్ల మెజార్టీతో విజయం సాధించిన జమాల్‌పూర్ రమేష్ మండలంలోనే రెండో అతి పెద్ద మెజార్టీ సర్పంచిగా నిలిచారు. రమేష్ విజయం వెనక కాంగ్రెస్ సీనియర్ నాయకుడు రాంరెడ్డి ఆహర్నిశలు శ్రమించి గెలిపించారు. ఈవిజచం కాంగ్రెస్ ఖాతాలోకే వెళ్తుం దని పలువురు రాజకీయ పరిశీలకులు భావిస్తున్నారు.పోతులమడుగు జీపీ నుంచి కాంగ్రెస్ బలపరిచిన అభ్యర్థి గంగుల ఆనంద్‌రెడ్డి370 ఓట్ల మెజార్టీతో విజయం సాధించి మండలంలో మూడో స్థానంలో నిలిచారు.ఇక కాంగ్రెస్ బలపరిచిన హస్నాపూర్ జీపీ నుంచి సర్పంచిగా అత్యల్పంగా కేవలం 24ఓట్ల తేడాతో తాళ్లగడ్డ సంజీవరెడ్డి విజయం సాధించారు.ఈ విజయం వెనక పార్టీ సీనియర్ నాయకుడు మాజీ సర్పంచి కొండన్న హస్తమున్నట్లు భావిస్తున్నారు.కాంగ్రెస్ బలపరిచిన అభ్యర్థులలో జి మాసగౌడ్(కప్పెట),బి నాగరాణి(కరివెన)లు 100ఓట్ల మెజార్టీతో విజయం సాధించారు.పాతమొల్గర గ్రామ పంచాయతీకి కాంగ్రెస్ బలపరిచిన అభ్యర్థి ఎక్ర పెద్దబాల్ నాగయ్య సర్పంచిగా 79ఓట్ల మెజార్టీతో గెలుపొందారు.గెలిచిన సర్పంచులు, వార్డు సభ్యులు ఈ నెల 22న పదవీబాధ్యతలు చేపడతారు.ఉప సర్పంచి పదవులకు పోటీ ఎక్కువగా ఉన్నందు రెండ్రోజులలో ఆయా పార్టీల నేతలు,గెలుపొందిన వార్డుసభ్యులు ఓ కొలిక్కి వచ్చి ఉపసర్పంచి పదవులను భర్తీచేస్తారని తెలిసింది.

# విద్యార్థులకు అందించే పౌష్టికాహారంపై అవగాహన



పౌష్టికాహారంపై ప్రదర్శన చేస్తున్న ఉపాధ్యాయులు, విద్యార్థులు

**ఉప్పునుంతల, డిసెంబరు 20 ప్రభాతవార్త :** మండల కేంద్రమైన ఉప్పునుంతల ప్రాథమిక బాలుర పాఠశాలలో శనివారం విద్యార్థులకు చదువుతో పాటు పౌష్టికాహారం ప్రాధాన్యతపై అవగాహన కల్పించారు. పాఠశాలలో విద్యార్థుల తల్లిదండ్రుల సమావేశం (పిటిఎం) జరిగింది.ఈ సమావేశంలో పౌష్టికాహారం ప్రాధాన్యత, పోషకాహారోత్సవం కార్యక్రమంపై ప్రత్యేక సమావేశం నిర్వహించారు. విద్యార్థులు ఆరోగ్యంగా ఉండాలంటే పౌష్టికాహారం అందించాలని, పెళ్లి పదార్థాలు, మాంసకృత్తులు, కొవ్వులు, విటమిన్లు, ఖనిజ లవణాలు ఉండే పదార్థాలు పాలు, పండ్లు, కూరగాయలు,ఆకుకూరలు, చిరుధాన్యాలు, పప్పులు, మాంసం,గుడ్లు మొలకెత్తిన గింజలు, డ్రై ఫ్రూట్స్ మొదలైన వాటిని సమపాళ్లలో తీసుకోవాలని సూచించారు. స్థూల పోషకాలు అయిన పిండి పదార్థాలు 60 శాతం, మాంసకృత్తులు 15 శాతం, కొవ్వులు 25 శాతం తీసుకోవాలని వీటితో పాటు సూక్ష్మ పోషకాలు విటమిన్లు, ఖనిజ లవణాలు తక్కువ మోతాదులో తీసుకోవాలని సూచించారు. పౌష్టికాహారం అందించడంలో భాగంగా ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు వారానికి మూడు గుడ్లు, రాగిజావ, మధ్యాహ్న భోజనం అందించడం జరుగుతుందని తల్లిదండ్రులకు వివరించారు. విద్యార్థులు జంక్ ఫుడ్ తినకుండా, ఇంట్లో తయారుచేసిన తాజా ఆహారం తీసుకోవాలని సూచించారు. అనంతరం విద్యార్థులు వారి తల్లిదండ్రులు ఇంటి వద్ద చేసిన పోషకాలు , రుచికరమైన వంటకాలను ప్రదర్శన నిర్వహించి వాటి తయారు విధానం, వాటి ఉపయోగాలను వివరించారు. ఈ సమావేశంలో పాఠశాల హెచ్‌ఎం శ్రీనివాసులు, ఉపాధ్యాయులు గాజుల వెంకటేష్, చందన, సంగీత, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ప్రజలు కమ్యూనిస్టు పార్టీలు బలపరిచిన అభ్యర్థులను ఆదరించారు




మాట్లాడుతున్న సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు బాల నరసింహ

**అమరచింత డిసెంబర్ 20, ప్రభాతవార్త:** స్థానిక ఎన్నికలలో గెలుపోటములు సహజమని ఎన్నికలలో డబ్బు, మద్యం ఓటర్లకు ప్రలోభాలు పెట్టిన కమ్యూనిస్టు పార్టీలు బలపరిచిన అభ్యర్థులను ప్రజలు ఆదరించారని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు బాల నరసింహ అన్నారు. శనివారం అమరచింత పట్టణంలోని సిపిఐ పార్టీ కార్యాలయాన్ని ఆయన ప్రారంభించారు. అలాగే జిల్లాలో సిపిఐ పార్టీ బలపరిచిన అభ్యర్థులు విజయం సాధించడంతో వారిని శాలువలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు బాల నరసింహ మాట్లాడుతూ, రాష్ట్రంలో స్థానిక ఎన్నికల లో కాంగ్రెస్ ప్రభుత్వం విజయం సాధించినాముని గొప్పలు చెప్పుకుంటున్న పూర్తిస్థాయిలో ఫలితాలు సాధించడంలో పూర్తిగా వైఫల్యం చెందిందని ఆయన అన్నారు. గత బి ఆర్ ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు స్థానిక ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీకి మూడు శాతం ఓట్లు వచ్చాయని ప్రతిపక్షంలో ఉన్న బి ఆర్ ఎస్ పార్టీకి స్థానిక ఎన్నికల్లో 33 రావడం ఏమిటని ఆయన ప్రశ్నించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అనేక వాగ్దానాలు చేసిన ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయకపోవడం వల్ల ప్రజలు కాంగ్రెస్ పార్టీపై విశ్వాసం లేకుండా పోయిందని ఆయన అన్నారు. ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. కమ్యూనిస్టు పార్టీలకు ఓట్లు సీట్ల కన్నా ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరము ప్రజల వైపు ఉంటారని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. అనంతరం సిపిఐ పార్టీ విజయం సాధించిన ప్రజా ప్రతినిధులను ఆయన సన్మానించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ వనపర్తి జిల్లా కార్యదర్శి విజయరాములు, కళావతమ్మ, సిపిఐ మండల కార్యదర్శి అబ్రహం, సిపిఐ జిల్లా నాయకులు శ్రీహరి, సిపిఐ పట్టణ కార్యదర్శి రవీందర్, భాస్కర్, శ్యాంసుందర్, నరసింహ శెట్టి, లక్ష్మీనారాయణ శెట్టి, గోపాలకృష్ణ, కుతుబ్, శ్రీరామ్, కృష్ణవేణి, రాబర్ట్, గీత, అంజి, లక్ష్మి, సుజాత తదితరులు పాల్గొన్నారు.


# చెరుకు రవాణాకు సహకరించాలంటూ వినతి



ఎస్సైకి వినతిపత్రం అందజేస్తున్న రైతులు

**ఆత్మకూర్ డిసెంబర్ 20, ప్రభాతవార్త:** ఉమ్మడి ఆత్మకూరు మండలంలోని అమరచింత మరియు ఆత్మకూర్ మదనాపురం మండలాలకు సంబంధించిన చెరుకు రవాణాకు ఆత్మకూర్ పోలీస్ సర్కిల్ కార్యాలయం అధికారులు సహకరించాలంటూ శనివారం రోజు కృష్ణవేణి చెరుకు రైతు సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షులు రాజన్న తదితరులు కలిసి ఆత్మకూర్ పోలీసులకు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఉమ్మడి జిల్లా అధ్యక్షులు రాజన్న మాట్లాడుతూ కొత్తకోట మండలంలోని అపరాల సమీపంలో గల కృష్ణవేణి తెలుగు ఫ్యాక్టరీకి చెరుకు రవాణా చేయాలంటే అమరచింత మరియు ఆత్మకూరు పట్టణాలలోని చౌరస్తాల మీదుగా వెళ్లాల్సి ఉన్న నేపథ్యంలో ఆత్మకూరు పోలీసులు రైతులను తీవ్రెక్కట్లకు గురి చేస్తున్నారని గంటల తరబడి రైతులకు సంబంధించిన చిరకు ట్రాక్టర్లను నిలిపివేయడంతో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని అదనంగా ట్రాక్టర్ల బాడుగలు మరియు లేబర్‌లకు అధిక వేతనాలు చెల్లించాల్సి వస్తుందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. అమరచింత మరియు ఆత్మకూరు పట్టణాలలో బైపాస్ రోడ్డు సౌకర్యం లేకపోవడం చేత పట్టణంలోని నడిబొట్టునుండి చెరుకు రవాణా చేయాల్సి ఉన్న నేపథ్యంలో రైతులకు ఆత్మకూర్ పోలీసులు సహకరించాలని రైతులు కూడా తమకు సహకరిస్తారని వారు వినతిపత్రంలో పేర్కొన్నారు.. ఈ కార్యక్రమంలో కృష్ణవేణి చెరకు రైతు సంఘం నాయకులు వాసారెడ్డి, వెంకట్రాంరెడ్డి, నారాయణ, చంద్రసేనారెడ్డి, కృష్ణారెడ్డి తదితరులతో పాటుగా పలువురు నాయకులు పాల్గొన్నారు.

# హిందీ బోధనతో విద్యార్థుల్లో జాతీయ సమైక్యత పెంపొందించాలి



ఉప్పునుంతలలో జరిగిన కాంప్లెక్స్ సమావేశానికి హాజరైన ఉపాధ్యాయులు

**ఉప్పునుంతల, డిసెంబరు 20 ప్రభాతవార్త:** పాఠశాల స్థాయిలో హిందీ బోధన ద్వారా విద్యార్థుల్లో జాతీయ సమైక్యత పెంపొందించాలని కాంప్లెక్స్ హెచ్‌ఎం, పీఎం శ్రీ ఉప్పునుంతల జిల్లా పరిషత్‌ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు జటప్రోలు శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. శనివారం జరిగిన సమావేశంలో హిందీ బోధన ప్రాముఖ్యత పై అవగాహన కల్పించారు.ఈ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ మాదేశానికి ఒక తాటిపైకి తీసుకెళ్లే ప్రధాన భాష పాఠశాల స్థాయిలో బోధన ద్వారా విద్యార్థుల భాష నైపుణ్యా లతో పాటు సంస్కృతి సాహిత్యం జాతీయ ఏకత్వాన్ని అర్థం చేసుకునే పరిస్థితి ఏర్పడుతుందని పేర్కొన్నారు. ఉపాధ్యాయులు విద్యార్థులకు హిందీ బోధనను మరింత సులభంగా అర్థమయ్యే రీతిలో నాటకాలు, పద్య పఠనం వాద వివిధ పోటీల ద్వారా అందిస్తున్నారని వివరించారు.సమావేశానికి కాంప్లెక్స్ సెక్రటరీ శ్యామలగౌరీ, రూప్లా నాయక్, బషీర్, శ్రీనివాసులు, నానకమ్మ, కమలాబాయి, జ్యోతి, ధరం సింగ్,నీరంజన్, ప్రమీలబాయి, అంజలికుమారి, వెంకటయ్య, బల్మూరు, లింగాల, ఉప్పునుంతల మండలాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## భక్తులతో కిటకిటలాడిన శ్రీతిమ్మప్ప స్వామి దేవాలయం

**మల్దకల్ డిసెంబర్ 20, ప్రభాతవార్త:** ఆదిశిలా క్షేత్రం మల్దకల్ శ్రీ స్వయంభూ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు ముగిసినా స్వామివారికి ముక్కులు తీర్చుకునే భక్తులు సుదూర ప్రాంతాల నుండి కుటుంబ సమేతంగా వచ్చి శనివారం దాసంగాలు సమర్పించుకున్నారు. కొత్త కుండకు తిరునామాలు పెట్టి ఆ కుండలో అన్నం పరమాన్నం వండి స్వామికి నివేదన చేసి కుటుంబ సభ్యులు భుజిస్తారు. ఈ సందర్భంగా దేవాలయ పరిసరాలు భక్తజన సందోహంతో కిటకిటలాడింది. దేవాలయానికి వచ్చిన భక్తులకు అభిలాష్ ఆధ్వర్యంలో గద్వాల ఎస్వీఎస్ సేవా సంఘంవారి 30 మంది మహిళా వాలంటీర్లు స్వామి వారికి సేవలు అందించారు. దేవాలయ చైర్మన్ పట్వారి ప్రహ్లాద రావు, ఈవో సత్య చంద్రారెడ్డి నేతృత్వంలో భక్తులకు దేవాలయ సిబ్బంది సేవలందించారు.ఈ కార్యక్రమంలో పట్వారి అరవిందరావు, చంద్రశేఖర రావు తదితరులు పాల్గొన్నారు.

## ఉప సర్పంచుల ఎంపిక ప్రక్రియ పూర్తి



ఎనిమిళ్ళ ఉప సర్పంచ్‌గా నియమక పత్రం అందజేస్తున్న అధికారులు

**ఉప్పునుంతల, డిసెంబరు 20 ప్రభాతవార్త:** ఈనెల 17న జరిగిన గ్రామపంచాయతీ ఎన్నికల్లో సర్పంచులుగా గెలుపొందారు. గెలుపొందిన సర్పంచ్‌లకు ఎన్నికల ప్రెసిడింగ్ అధికారులచే నియామక పత్రాలను అదే రోజు అందజేశారు. అదేవిధంగా ఉప సర్పంచులను వెంటనే నిబంధనలు ఉన్నాయి. కానీ కొన్ని గ్రామాలలో కోరంలేక వాయిదా వేశారు. రాష్ట్ర ఎన్నికల కమిషనర్ ఆదేశాల మేరకు శనివారం వరకు ఉపసర్పంచ్ ల ప్రక్రియ పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మండలంలో ఉపసర్పంచ్‌ల ఎంపిక ప్రక్రియ పూర్తి చేసినట్లు ఎంపిడిఓ వరుణ్ తేజ, మండల పంచాయతీ అధికారి వెంకటేశ్వర్లు తెలిపారు. అనివార్య కారణాలవల్ల వాయిదా పడ్డ ఉపసర్పంచ్ ల ఎంపిక శనివారానికి ముగిసింది. ఎన్నికలు జరిగినా రోజు వాయిదా పడిన కొరటికల్ ఉపసర్పంచ్ గా గుడ్ల నర్వ హరీష్, తాడూరు ఉప సర్పంచ్ గా కటికం అశోక్ గౌడ్, పెనిమిళ్ళ ఉప సర్పంచ్ గా కేతావత్ జైపాల్ ఎంపికైనట్లు ఎంపిడిఓ వరుణ్ తేజ, మండల పంచాయతీ అధికారి వెంకటేశ్వర్లు తెలిపారు.

## మా గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తా



సర్పంచ్‌గా ఎంపికైన వి.జ్యోతి వరదరాజు

**వడ్డేపల్లి, డిసెంబరు 20 ప్రభాతవార్త :** వడ్డేపల్లి మండలం జోగులాంబ గద్వాల జిల్లా కొంకల గ్రామానికి నూతన సర్పంచ్‌గా ఎన్నికైన వి.జ్యోతి వరదరాజు ఎంపికయ్యారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ మా గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి పథంలో నడిపిస్తానని నన్ను సర్పంచ్‌గా ఎన్నుకున్న మా గ్రామ ప్రజలందరికీ పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేస్తున్నానని అన్నారు.

## అయ్యప్ప స్వామి ఆలయంలో మినరల్ వాటర్ ప్లాంట్‌కు భూమి పూజ

**అమరచింత డిసెంబర్ 20, ప్రభాతవార్త:** అమరచింత మున్సిపల్ కేంద్రంలోని శ్రీశ్రీ హరిహరపుత్ర అయ్యప్ప దేవాలయంలో మాల ధరించిన స్వాములకు పాలమూరు ఎంపీ, డీకే అరుణ నిధులతో చేపట్టనున్న మినరల్ వాటర్ ప్లాంట్ కు శనివారం శ్రీశ్రీశ్రీ హరిహరపుత్ర అయ్యప్ప స్వామి దేవాలయంలో మాకం నర్సింలు గురుస్వామి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అయ్యప్ప స్వాములు పాల్గొన్నారు.

## జీతాలు లేక పస్తులు

**మల్దకల్ డిసెంబర్ 20, ప్రభాతవార్త:** జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండలం ఉపాధి కార్యాలయంలో పనిచేస్తున్న సిబ్బందికి గత నాలుగు మాసాల నుండి వేతనాలు రాక కుటుంబాలు పోషించలేక తీవ్ర ఇబ్బందులకు గురై అప్పలపాలు అవుతున్నారు. ప్రతినెల ఈఎంఐతోపాటు విద్యార్థుల ఫీజులు,ఇంటి కిరాయిలు,ఇంటి సరుకులకు డబ్బులు లేక అప్పుల పాలై పస్తులు ఉంటున్నారు.గత ఆరు మాసాల నుండి ఉపాధి హామీ సిబ్బందికి వేతనాల కోసం ఎదురుచూస్తున్నారు. టెక్నికల్ అసిస్టెంట్లకు ఐదు నెలలు, ఏపీవోలు, ఫీల్డ్ అసిస్టెంట్లు కంప్యూటర్ ఆపరేటర్లకు మూడు నెలలు వేతనాలు అందక పోవడంతో వారు తీవ్ర ఆవేదనకు గురవుతున్నారు.అందులో పనిచేసే అటెండర్ వేతనం 9 మాసాలనుండి వేతనాలు అందక ఇబ్బందులకు గురవుతున్నారు.ఉపాధి హామీ కార్యాలయం పనిచేయాలంటే కరెంట్ బిల్లు,ఇంటర్నెట్‌బిల్లు,ప్రింటర్ పనిచేయాలంటే కర్ట్రేజ్, పేపర్ ప్రింట్ తీయాలంటే పేపర్స్ కూడా కొరత ఏర్పడింది. ఈ బిల్లులు సంబంధించి దాదాపు రెండు సంవత్సరాలు నుండి రాకపోవడంతో వారు సొంతం ఖర్చుతోనే పెట్టుకొని ఆఫీసును నడుపుతున్నారు.అవికూడా సక్రమంగా చెల్లించకపోవడంతో మూతపడే పరిస్థితి ఏర్పడింది. తాగడానికి నీళ్ల బిల్లులు కూడా సక్రమంగా రావడంలేదు. అడ్మినిస్ట్రేషన్ బిల్లులు వస్తే కనీసం ఆఫీస్ సక్రమంగా నడిచే అవకాశం ఉందని సిబ్బంది వాపోతున్నారు.గతంలో కార్యాలయానికి కరెంటు కటింగ్ చేసిన దాఖలాలు కూడా ఉన్నాయి. కానీ సిబ్బంది చందాలు వసూలు చేసి కరెంట్ బిల్లుకట్టడం జరిగిందని వారు వాపోతున్నారు. ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారులు స్పందించి వెంటనే ఉపాధి హామీ సిబ్బందికి వేతనాలు వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని ఉద్యోగులు ముక్తకంఠంతో కోరుతున్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు ప్రొసిడింగ్ అందజేత

**అమరచింత డిసెంబర్ 20, ప్రభాతవార్త:** ఇండ్లు లేని నిరుపేదలకు మంజూరైన ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు శనివారం అమరచింత మునిసిపల్ కార్యాలయంలో మున్సిపల్ కమిషనర్ సిహెచ్ నాగరాజు ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు ప్రొసిడింగ్ మంజూరైన పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ నాగరాజు మాట్లాడుతూ, ప్రభుత్వ నిబంధన ప్రకారం ఇండ్లు మంజూరైన లబ్ధిదారులు తప్పనిసరిగా పాటించి ఇండ్లు నిర్మించుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు అరుణ్ కుమార్, ఆత్మకూరు మార్కెట్ డైరెక్టర్ విష్ణు, కాంగ్రెస్ పార్టీ కిసాన్ సెల్ మండల అధ్యక్షులు లక్ష్మీకాంతరెడ్డి,కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ మండలఅధ్యక్షులు హనుమంతు నాయక్, కాంగ్రెస్ పార్టీ మైనార్టీ నాయకులుతోఫిక్, అశు,మున్సిపల్ మేనేజర్ యూసుఫ్, ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు పాల్గొన్నారు.



## కాంగ్రెస్‌తోనే అభివృద్ధి సాధ్యం

● దేవరకద్ర ఎమ్మెల్యే జి.మధుసూదన్ రెడ్డి ● బిఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లో చేరికలు



ఎమ్మెల్యే సమక్షంలో కాంగ్రెస్‌లో చేరుతున్న బాలస్వామి యాదవ్

**చిన్నచింతకుంట, డిసెంబరు 20 ప్రభాతవార్త:** గ్రామాల అభివృద్ధి కాంగ్రెస్ తోనే సాధ్యమని నమ్మి ఇతర పార్టీల నుంచి కాంగ్రెస్‌లోకి చేరుతున్నారని దేవరకద్ర ఎమ్మెల్యే జి.మధుసూదన్ రెడ్డి అన్నారు. శనివారం మండలంలోని అమ్మాపూర్ గ్రామానికి చెందిన బిఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు బాలస్వామి యాదవ్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఎమ్మెల్యే సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికై అధిక నిధులు కేటాయిస్తూ ముందుకు సాగుతుందన్నారు. అన్ని వర్గాల సంక్షేమానికై రేవంత్ రెడ్డి ప్రభుత్వం పని చేస్తుందని దీన్ని దృష్టిలో ఉంచుకొని వివిధ పార్టీల కార్యకర్తలు కాంగ్రెస్ లో చేరుతున్నారని ఆయన తెలిపారు. గ్రామాలలో అర్హులైన వారికి రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇల్లు, ఉచిత విద్యుత్తు, ఉచిత బస్సు ప్రయాణం మరెన్నో సంక్షేమ పథకాలు నిరుపేదలకు చేరువ కావడంతోనే కాంగ్రెస్‌కు ఆదరణ పెరిగిందని ఆయన తెలిపారు. భవిష్యత్తులో ప్రజాదరణతో మరోమారు తెలంగాణలో ప్రజా ప్రభుత్వం ఏర్పడుతుందని ఆయన జోస్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో ఛైర్మన్ సురేందర్ రెడ్డి, గ్రామ సర్పంచ్ రంజిత్ కుమార్, పార్టీ నాయకులు సురేష్, మాసన్న, శివకుమార్ తదితరులు ఉన్నారు.

## మీ డబ్బు మీ హక్కు కార్యక్రమం

### - ఈనెల 24న కలెక్టరేట్ సమావేశ మందిరంలో శిబిరం

**మహబూబ్‌నగర్ బ్యూరో, డిసెంబర్ 20,ప్రభాతవార్త:** క్లెయిమ్ చేసుకోని ఆర్థికపరమైన ఆస్తులను ప్రజలు తిరిగి పొందేందుకు కేంద్ర ప్రభుత్వం చేపట్టిన " మీ డబ్బుమీ హక్కు" కార్యక్రమం నెల 24న మహబూబ్‌నగర్ కలెక్టరేట్ సమావేశ మందిరంలో ప్రత్యేక శిబిరం నిర్వహించనున్నట్లు ఎల్.డి.ఎం చంద్ర శేఖర్ తెలి పారు. ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు శిబిరం కొనసాగనున్నదని అన్నారు. ఈ కార్యక్ర మంలో భాగంగా, సంవత్సరాల తర బడి క్లెయిమ్ చేయని బ్యాంకు డిపా జిట్లు, షేర్లు, డివిడెంట్లు, మ్యూచువల్ ఫండ్లు, బీమా పాలసీలు తదితర ఆస్తులను వాస్తవ యజమానులు సులువుగా పొందేందుకు ప్రత్యేక ఏర్పాట్లు చేసినట్లు ఆయన తెలిపారు. ప్రజల సొమ్ము యాజ మానులకు వెళ్లాలన్న ప్రభుత్వ సంక ల్పానికి ఈ కార్యక్రమం నిదర్శనమని పేర్కొన్నారు. ఆర్బీఐ, ఐఆర్డీఐఏ, పీఏ ఫర్ డీఏ వంటి జాతీయస్థాయి సంస్థలు, బ్యాంకులు, బీమా కంపెనీలు ఉమ్మడిగా శిబిరాలు నిర్వహిస్తున్నా మని తెలిపారు. ఆస్తుల స్వాధీనంపై ప్రజలకు మార్గనిర్దేశం చేయడంతో పాటు, అవసరమైన పత్రాల పరిశీలన, ధ్రువీకరణ చేసుకోవచ్చని వివరించారు. ముఖ్యంగా బ్యాంకుల్లో పదేండ్లకు పైగా క్లెయిమ్ చేసుకోని డిపాజిట్లు ఉప్పొ రులు, ఆర్బీఐ ఉద్గం వెబ్ సైట్ ద్వారా సులభంగా వివరాలు సేకరించి, చర్యలు తీసుకోవచ్చని సూచించారు. వెబ్ సైట్‌లో ఆర్థిక ఆస్తుల వారసత్వం, చిరునామ మార్పులు, వయోధికులు, నిర్జీవమైన బ్యాంకు ఖాతాలు వంటి కారణాల వల్ల అనేక ఆస్తులు క్లెయిమ్ చేయకుండా ఉండిపోయాయన్నారు. ఈ కార్యక్రమం ద్వారా వాటిని తిరిగి యాజమానులకు చేరవేయడం ప్రధాన లక్ష్యమని చెప్పారు. జిల్లా ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని, తమ ఆస్తులు తనిఖీ చేసుకుని, తగిన పత్రాలతో శిబిరంలో పాల్గొనాలని ఆయన కోరారు.

## నవోదయలో ఉచిత వైద్య శిబిరం

**బిజినేపల్లి, డిసెంబరు 20 ప్రభాతవార్త:** వట్టెం జవహర్ నవోదయ విద్యాలయాలు శుక్రవారం మహబూబ్‌నగర్ ఎస్‌విఎస్ హాస్పిటల్ మెడికల్, దంత వైద్యశాలల ఆధ్వర్యంలో శనివారం ఉచిత మెగా వైద్య శిబిరాన్ని విజయవంతంగా నిర్వహించారు. ఎస్‌విఎస్ మెడికల్ కాలేజీకి, దంత వైద్య శాలకు సంబంధించిన వివిధ విభాగాలకు చెందినటువంటి దాదాపు పాతికమంది వైద్యుల బృందం నవోదయ విద్యాలయ విద్యార్థినీ, విద్యార్థులు సిబ్బంది, కుటుంబ సభ్యులకు వివిధ వైద్య పరీక్షలు నిర్వహించారు. షుగర్ టెస్టులు, డెర్మటాలజీ , గైనకాలజీ, నేత్ర పరీక్షలు,ఇసిజి, తదితర పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులను పంపిణీ చేశారు. అలాగే ఇందులో భాగంగా నిర్వహించినటువంటి రక్తదాన శిబిరంలో పలువురు నవోదయ సిబ్బంది రక్తాన్ని దానం చేశారు. ఈ కార్యక్రమంలో వట్టెం జవహర్ నవోదయ విద్యాలయ సిబ్బంది విద్యార్థినీ విద్యార్థులు, ఎస్‌విఎస్ ఆసుపత్రి సిబ్బంది, మెడికల్ కాలేజీ దంత వైద్యశాలల వైద్యులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం



ఆర్థిక సహాయం అందజేస్తున్న దృశ్యం

**కల్వకుర్తి, డిసెంబర్ 20 ప్రభాతవార్త:** కల్వకుర్తి మండల పరిధిలోని మార్చాల గ్రామానికి చెందిన కొత్తల్ల బలరాం అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న గ్రామ సర్పంచ్ తలసాని కృష్ణారెడ్డి, ఉప సర్పంచ్ నిజాముద్దీన్‌లు మృతుడి ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను ఓదర్చి అధైర్య పడొద్దు అండగా ఉంటామని భరోసానిచ్చారు. బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో మృతుని కుటుంబానికి రూ.5 వేల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మృతుడి కుటుంబానికి బీఆర్ఎస్ పార్టీ నాయకులు అన్ని విధాల సహాయ సహకారాలు అందిస్తామని అధైర్య పడొద్దు అండగా ఉంటామని భరోసనిచ్చారు. అందజేసిన వారిలో మాజీ మార్కెట్ కమిటీ ఛైర్మన్ బాలయ్య, మాజీ సర్పంచ్ దేశం వెంకట్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ మల్లేష్ యాదవ్, విజయ డైరీ ఛైర్మన్ కంకల శ్రీశైలం, మాజీ విజయ డైరీ ఛైర్మన్ పురం రాంరెడ్డి, వార్డు సభ్యులు కిషోర్, డొక్క మల్లేష్, కంకల జంగమయ్య, తాండ్ర తిరుపతి, బీఆర్ఎస్ పార్టీ యువ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## విజయవంతమైన అన్నదాత ఉత్సవం

**బిజినేపల్లి, డిసెంబరు 20 ప్రభాతవార్త:** డిసెంబర్ 23 రైతుల దినోత్సవాన్ని పురస్కరించుకొని మామ్మయీ పల్లి గ్రామంలో కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన హర్ కిసాన్ దేశ్‌కా అభిమాన్ అనే కార్యక్రమలో భాగంగా "అన్నదాత ఉత్సవం విజయవంతమైంది. ఈ కార్యక్రమంలో బ్యాంకు మేనేజర్ ఎం.నవీన్ కుమార్ మాట్లాడుతూ రైతులను ఉత్పత్తి దారులుగా మార్చే విధంగా ఎస్బిఐ బ్యాంకు లక్ష్యం అన్నారు. కిషన్ సమృద్ధి రిన్ స్కీమ్ ఉద్దేశించి రైతులకు వివరంగా తెలిపారు. అదేవిధంగా పెద్ద రైతులు అనగా సుమారు 46 ఎకరాలు భూమి ఉన్న రైతులకు ట్రాక్టర్‌లు, వారి కోత మిషన్లువంటి ఆధునిక వ్యవసాయ పరికరాలకు కూడా బ్యాంకు లోన్ ఇస్తాము అని తెలిపారు. అదే విధంగా ఫీల్డ్ ఆఫీసర్ ఫారుక్ బాషా మాట్లాడుతూ రైతులు క్రాప్ లోన్స్ సకలలో రెన్యువల్ చేసుకోవాలి అని తెలిపారు. కార్యక్రమంలో బ్యాంకు మేనేజర్ ఎం.నవీన్ కుమార్, ఫీల్డ్ ఆఫీసర్ ఫారుక్ బాషా, ఫీల్డ్ అసిస్టెంట్లు టీ.ఆంజనేయులు, విష్ణువర్ధన్, బ్యాంకు సిబ్బంది పాల్గొన్నారు.

## విద్యార్థుల సామర్థ్యాలను పెంచాలి



మాట్లాడుతున్న జిల్లా విద్యాధికారి గోవిందరాజులు

**దామరగిద్ద, డిసెంబరు 20 ప్రభాతవార్త :** రెండవ రోజు ప్రాథమిక పాఠశాల స్థాయి సముదాయ సమావేశం జడ్పీహెచ్ఎస్ దామరగిద్ద పాఠశాలలో మండల విద్యాధికారి కృష్ణారెడ్డి అధ్యక్షతన ప్రారంభం అయింది. వివిధ పాఠశాలల నుండి ఉపాధ్యాయులు 50 హాజరయ్యారు. జిల్లా విద్యాధికారి గోవింద రాజులు మాట్లాడుతూ ప్రతి ఉపాధ్యాయుడు ఫిబ్రవరి 2026లో దేశవ్యాప్తంగా 3వ తరగతి విద్యార్థులకు నిర్వహించే ఫౌండేషనల్ లెర్నింగ్ స్టడీ సర్వేకు సంసిద్ధులుగా చేయా లని సూచించారు. దీనికి గాను ఎస్సీఈఆర్టీ వారు ఐటమ్ బ్యాంకు, మాక్ టెస్ట్ తయారు చేశారు. వాటిని విద్యార్థులకు నిర్వహిస్తూ సామర్థ్యాలను పెంచాలని సూచించారు. అపార్ జనరేషన్ నమోదు చేయడంలో దామరగిద్ద మండలం జిల్లాలో ప్రథమ స్థానంలో ఉందని ఉపాధ్యాయులంద రిని అభినందించారు. ఈ కార్యక్రమానికి జిహెచ్ఎంలు సురేష్ , సత్యనారాయణ హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో రిసోర్స్ పర్సన్స్ సూర్మే రమేష్, శంకరప్ప, బాలాజీ, ఉపాధ్యాయులకు వివిధ అంశాలపై అవగాహన కల్పించారు. ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు భాస్కర్ రెడ్డి, చంద్రకాంత్, సీతారాములు,చందు జమన్, గీత,శ్రీలత, సిఆర్పిలు మహిపాల్, రాములు,నాగేందర్ తదితరులు పాల్గొన్నారు.

# క్రీస్తు బోధనలు విశ్వశాంతికి సోపానం

- మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి
- ప్రేమకు, శాంతికి ప్రతిరూపం యేసుక్రీస్తు : డీసీసీ అధ్యక్షుడు సంజీవ్ ముదిరాజ్
- కాంగ్రెస్ జిల్లా కార్యాలయంలో ఘనంగా సెమీ క్రిస్మస్ వేడుకలు



కేక్ కట్ చేస్తున్న ఎమ్మెల్యే యెన్నం, డీసీసీ అధ్యక్షుడు సంజీవ్‌ముదిరాజ్

**మహబూబ్‌నగర్ బ్యూరో, డిసెంబర్20,ప్రభాతవార్త:** ఏసు క్రీస్తు బోధనలు విశ్వశాంతికి సోపానమని ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో డీసీసీ మీడియా సెల్ కన్వీనర్ సీజే బెనహర్ ఆధ్వర్యంలో సెమీ క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులుగా పాల్గొన్న ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి, డీసీసీ అధ్యక్షులు సంజీవ్ ముదిరాజ్ క్రిస్మస్ కేక్ కట్ చేసి క్రిస్మస్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ఏసు క్రీస్తు ఈ లోకానికి ప్రేమ, క్షమ, త్యాగం, సేవ అనే అమూల్యమైన విలువలను బోధించారని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం క్రైస్తవుల సంక్షేమానికి కృషి చేస్తున్నట్లు తెలిపారు. జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో ప్రతి ఏడాది సెమీ క్రిస్మస్ వేడుకలు నిర్వహిస్తుండడం ఆనవాయితీగా వస్తున్నదని అన్నారు. డీసీసీ అధ్యక్షులు సంజీవ్ ముదిరాజ్ మాట్లాడుతూ సేవాభావానికి ప్రేమకు,శాంతికి ప్రతిరూపం యేసుక్రీస్తు అని అన్నారు. పరోపకారం, ప్రాణుల పట్ల సేవాభావం కలిగి ఉండడాన్ని అలవర్చుకోవాలని సూచించారు. జిల్లాలో అన్ని పండుగలను ఒకరినొకరు కలిసిమెలిసి జరుపుకుంటారని అన్నారు. అన్ని వర్గాల అభివృద్ధియే కాంగ్రెస్ పార్టీ ధ్యేయమని అన్నారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ ఛైర్ పర్సన్ బెక్కరి అనిత, జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్మన్‌మల్లు నర్సింహారెడ్డి,నాయకులు చంద్రకుమార్‌గౌడ్, వినోద్ కుమార్, ఎన్పీ.వెంకటేశ్, జహీర్ అఖ్తర్, సిరాజ్ ఖాద్రీ, మీడియా సెల్ కన్వీనర్ సీజే బెనహర్, మున్సిపల్ మాజీ ఛైర్మన్ ఆనంద్ కుమార్ గౌడ్, నాయకులు బెక్కరి మధుసూదన్ రెడ్డి, అజ్మత్‌అలీ, రాములుయాదవ్, నాగరాజు, ప్రవీణ్ కుమార్, పక్రు, బాలస్వామి తదితరులు పాల్గొన్నారు.

# దివ్యాంగుల మనోధైర్యంతో ముందుకు సాగాలి

- నిజమైన మానవతా సేవకు ప్రతిరూపం
- మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి
- తెలంగాణ అమెరికా తెలుగు సంఘం ఆధ్వర్యంలో ట్రైసైకిళ్ల పంపిణీ



ట్రైసైకిళ్లు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే యెన్నం

**మహబూబ్‌నగర్ బ్యూరో, డిసెంబర్ 20,ప్రభాతవార్త:** తెలంగాణ అమెరికా తెలుగు సంఘం ఆధ్వర్యంలో నగరంలోని మెట్టుగడ్డ ప్రాంతంలో ఉన్న లిటిల్ స్కాలర్స్ పాఠశాల ప్రాంగణంలో ఏర్పాటు చేసిన సేవా కార్యక్రమానికి మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని దివ్యాంగులకు కృత్రిమ అవయవాలు, ట్రైసైకిళ్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ, శారీరక వైకల్యాలతో బాధపడుతున్న వారి జీవితాల్లో మార్పు తీసుకొచ్చే ఇటువంటి కార్యక్రమాలు నిజమైన మానవతా సేవకు ప్రతిరూపమని అన్నారు. విదేశాల్లో నివసిస్తున్నప్పటికీ స్వదేశం పట్ల మమకారం, సేవా భావంతో తెలంగాణ అమెరికా తెలుగు సంఘం సభ్యులు ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం ప్రశంసనీయమని కొనియాడారు. దివ్యాంగులకు స్వయంగా తమ దైనందిన అవసరాలు తీర్చుకుంటూ ఆత్మగౌరవంతో జీవించేందుకు కృత్రిమ అవయవాలు, ట్రైసైకిళ్లు ఎంతగానో ఉపయోగపడతాయని తెలిపారు. ఇలాంటి సహాయక పరికరాలు వారి కదలికలకే కాకుండా, వారి మనోధైర్యాన్ని పెంచి సమాజంలో సమాన అవకాశాలతో ముందుకు సాగేందుకు దోహదపడతాయని పేర్కొన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలతో పాటు స్వచ్ఛంద సంస్థలు, సేవా సంఘాలు కూడా ఈ విధంగా ముందుకు రావడం వల్ల సమాజంలో సానుకూల మార్పు వేగంగా సాధ్యమవుతుందని అన్నారు. భవిష్యత్తులో కూడా తెలంగాణ అమెరికా తెలుగు సంఘం ఇలాంటి సేవా కార్యక్రమాలను మరింత విస్తృత స్థాయిలో నిర్వహించి మరెందరికో ఉపయోగపడాలని ఆకాంక్షించారు. ఈ సేవా కార్యక్రమాలు నిర్వహించిన ప్రతినిధుల బృందాన్ని ఆయన ప్రత్యేకంగా అభినందించారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ మల్లు నర్సింహ్మారెడ్డి, మాజీ మున్సిపల్ ఛైర్మన్ ఆనంద్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వినోద్ కుమార్, డిసిసి ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ, తెలంగాణ అమెరికా తెలుగు సంఘం అధ్యక్షులు నవీన్‌రెడ్డి, డాక్టర్.విజయ్ పాల్‌రెడ్డి, టిటిఎ ప్రతినిధులు, ప్రమోద్ కుమార్,సంపత్,రంగారావు, సాంబశివరావు నాయకులు తిరుమల వెంకటేష్, తిరుపతి , వర్ధ రవి, ఖాజా పాషా, ప్రశాంత్, రవికిరణ్ పులిజాల, యేసు, నాచా శ్రీనివాస్, మరియు లబ్ధిదారులు, వారి కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## తక్కువ పెట్టుబడితో అధిక దిగుబడి సాధించేలా రైతులను ప్రోత్సహించాలి

### జిల్లా ఇంఛార్జ్ కలెక్టర్ సంచిత్ గంగ్వర్

**నారాయణ పేట, డిసెంబరు20 ప్రభాతవార్త:** తక్కువ పెట్టుబడితో అధిక దిగుబడి సాధించేలా రైతులను ప్రోత్సహించాలని జిల్లా ఇంచార్జీ కలెక్టర్ సంచిత్ గంగ్వర్ అన్నారు. పీడీ ఆత్మా, నారాయణపేట నోడల్ ట్రైనింగ్ ఇన్‌స్టిట్యూట్ ఆధ్వర్యంలో 2023-24 సంవత్సరంలో విత్తన, పురుగుమందుల డీలర్లకు సమగ్ర పంటల యాజమాన్యం, సమగ్ర ఎరువుల యాజమాన్యం, చట్టాలపై 48 వారాలపాటు శిక్షణ తరగతులు నిర్వహించారు. ఈ శిక్షణలో 39 మంది విత్తన డీలర్లు, 48 మంది పురుగుల మందుల డీలర్లు పాల్గొన్నారు. ప్రొ॥ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం,కేంద్రీయ మెట్ట పరిశోధన సంస్థ, కృషి విజ్ఞాన కేంద్రం-మదనాపూర్ శాస్త్రవేత్తలు తర్ఫీదు అందించారు. మొత్తం 80 థియరీ తరగతులు, 8 క్షేత్ర పర్యటనలు నిర్వహించారు. ప్రతి నాలుగు వారాలకు ఇంటర్నల్ పరీక్షలు, మిడ్ టర్మ్, ఫైనల్ పరీక్షలు నిర్వహించారు. పరీక్షల్లో ఉత్తీర్ణులైన వారికి మేనేజ్ సంస్థ సర్టిఫికెట్లు జారీ చేసింది. ఇందులో ఒకరు డిస్టింక్షన్, 32 మంది ఫస్ట్ క్లాస్, 6మంది సెకండ్ క్లాస్‌లో ఉత్తీర్ణత సాధించారు. శనివారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఉత్తీర్ణులైన డీలర్లకు మెరిట్ సర్టిఫికెట్లు అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ శిక్షణలో నేర్చుకున్న విషయాలను రైతులకు ఉపయోగపడేలా అమలు చేయాలని సూచించారు. తక్కువ ఖర్చుతో అధిక దిగుబడి, అధిక లాభాలు సాధించే విధంగా రైతులను ప్రోత్సహించాలని కోరారు.

# యూనివర్సిటీకి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలి

### - ఇంటర్ యూనివర్సిటీ పోటీలకు ఎంపికైన పీయూ జట్టు - అభినందించిన వీసీ శ్రీనివాస్



క్రీడాకారులను అభినందిస్తున్న వీసీ శ్రీనివాస్

**మహబూబ్‌నగర్,డిసెంబర్20,ప్రభాతవార్త:** ఇండియన్ అసోసియేషన్ ఆఫ్ యూనివర్సిటీస్ నిర్వహించేటువంటి సౌత్ జోన్ ఇంటర్ యూనివర్సిటీ షటిల్ బ్యాడ్మింటన్ పాలమూరు యూనివర్సిటీ టీంను ఎంపిక చేశారు. ఈ ఎంపికలను పాలమూరు యూని వర్సిటీలో స్పోర్ట్స్ కాంప్లెక్స్ ఇండోర్ స్టేడియం లో నిర్వహించి అందులో ఎంపికైన క్రీడాకారులను పాలమూరు యూనివర్సిటీ ఉపకులపతి ప్రొఫెసర్ జీఎన్ శ్రీనివాస్ క్రీడాకారులను అభినందించారు. క్రీడల్లో మంచి మెలకువలతో ఆట తీరు ప్రదర్శించి విజయం సాధించాలని విజయం పాలమూరు యూనివర్సిటీ సొంతం కావాలని తెలిపారు. ఇందులో ఎంపికైన క్రీడాకారులు ఆంధ్రప్రదేశ్లోని కే ఎల్ ఈ ఎఫ్ యూనివర్సిటీ లో జనవరి 2 నుండి 6వరకు జరుగు పోటీల్లో పాలమూరు యూనివర్సిటీ షటిల్ బ్యాడ్మింటన్ టీం పాల్గొంటుందని యూనివర్సిటీ ఫిజికల్ డైరెక్టర్ వై శ్రీనివాసులు తెలిపారు. ఇందులో ఎంపికైన క్రీడాకారులు. జి శ్రీరాములు హాసిని కాలేజీ ఫిజికల్ ఎడ్యుకేషన్, ఎం అనుగ్రహ్ ఎంవీఎస్ కాలేజ్, వి వెంకటేష్ పాలమూరు యూనివర్సిటీ, టీ కార్తీక్ ఆదర్శ డిగ్రీ కాలేజ్, బి జగదీష్ ఎస్‌సిఎన్ ఎం డిగ్రీ కాలేజ్, నారాయణపేట స్టాండ్ బైస్ గా మమ్మద్ రహమాన్, ఎస్ విక్రమ్ పాలమూరు యూనివర్సిటీ లుగా ఎంపికయ్యారు.

## ఆ బిల్‌ను ఉపసంహరించుకోవాలి

### - పీయూ ఎస్ఎఫ్ఐ డిమాండ్

**మహబూబ్‌నగర్ టౌన్, డిసెంబర్20,ప్రభాతవార్త:** జాతీయ కమిటీ పిలుపు మేరకు ఎస్ఎఫ్ఐ పాలమూరు యూనివర్సిటీ ఆధ్వర్యంలో పీజీ కళాశాల ఎదుట వికసిత్ భారత్ శిక్షా అధిక్షక్ బిల్-2025ను వెంటనే ఉపసంహరించుకోవాలని నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ యూనివర్సిటీ అధ్యక్షకార్యదర్శులురాము,రాజేష్ యాదవ్ మాట్లాడుతూ కేంద్ర కేబినెట్ ఆమోదించిన వికసిత్ భారత్ శిక్షా అధిక్షక్ హెచ్‌ఈసీఐ బిల్-2025ను తీవ్రంగా వ్యతిరేకించాలని. ఈ బిల్ ద్వారా యూజీసీ, ఏఐసీటీఈ, ఎన్‌సీటీఈ వంటి స్వతంత్ర సంస్థలను రద్దు చేసి, ఉన్నత విద్యను పూర్తిగా కేంద్ర ప్రభుత్వ నియంత్రణలోకి తీసుకురావాలనే ప్రయత్నం జరుగుతోందన్నారు. ఈ బిల్ అమలుతో విద్యకు ఇచ్చే గ్రాంట్ల వ్యవస్థ బలహీనపడి, రుణాల ఆధారిత విధానం పెరుగుతుంది. ఫలితంగా ఉన్నత విద్య ఖరీదైన వస్తువుగా మారి, పేద వెనుకబడిన వర్గాల విద్యార్థులు విద్యకు దూరమయ్యే ప్రమాదం ఉందన్నారు. ఇది రాజ్యాంగంలోని సమాఖ్య సూత్రాలకు, సమావేశ పూర్వక విద్యా దృక్పథానికి విరుద్ధమన్నారు. మెజారిటీ సభ్యులను కేంద్ర ప్రభుత్వమే నియమించడం ద్వారా అధికార కేంద్రీకరణ పెరుగుతుందని హెచ్చరిస్తోంది. ఈ బిల్ విద్యా రంగాన్ని భావజాల ఆధారంగా నియంత్రించే ప్రమాదకర ప్రయత్నంగా భావిస్తోంది.ఈ నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం వెంటనే హెచ్‌ఈసీఐ బిల్-2025ను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తోందన్నారు. ఈ బిల్‌కు వ్యతిరేకంగా విద్యార్థులు, ప్రజలు ఐక్యంగా పోరాడాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో విజయ, మనిషా,అశోక్, శివ,రాజు,హరీష్,అఫ్రీన్, ఈశ్వరి, సునీత,హేమలత తదితరులు పాల్గొన్నారు.

## వార్డు మెంబర్‌గా గెలుపొందిన మాజీ సైనిక ఉద్యోగికి సన్మానం

**వెల్దండ, డిసెంబర్ 20 ప్రభాతవార్త:** మండల కేంద్రంలో గ్రామ పంచాయతీ ఎన్నికలలో దేశ మాజీ సైనికుడు పస్నోజు పురుషోత్తం చారి గ్రామ పంచాయితీ వార్డు మెంబర్‌గా గెలుపొందారు. ఈ సందర్భంగా పురుషోత్తం చారిని మాజీ సైనికులతో పాటు వెల్దండ గ్రామ సర్పంచ్ మట్ట యాదమ్మ వెంకటయ్య గౌడ్ పూలమాలలు వేసి శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ ఉద్యోగ విధి నిర్వహణలో దేశానికి సేవలు అందించి పదవి విరమణ పొందిన తర్వాత గ్రామానికిసేవలు చేయడంఎంతోఅభినందనీయమన్నారు. కార్యక్రమంలో మాజీ సైనికులు మట్ట చంద్రశేఖర్ గౌడ్, ప్రవీణ్ రెడ్డి, శ్రీనివాసులు, శరత్‌గౌడ్, వెంకటేష్ తదితరులు ఉన్నారు.

## సర్పంచ్ దంపతులకు సన్మానం

**వెల్దండ, డిసెంబర్ 20 ప్రభాతవార్త:** మాల మహానాడు ఆధ్వర్యంలో మండలంలోని పెద్దాపూర్ గ్రామ సర్పంచ్‌గా గెలుపొందిన కేశమల్ల అనూష కృష్ణలను శనివారం పెద్దాపూర్‌లోని వారి నివాసంలోజంగిలి ఆనంద్ ఆధ్వర్యంలో కలిసి పూలమాలలు వేసి శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ జంగిల్ నిరంజన్, అనిల్ కుమార్, అశోక్, ప్రవీణ్, వెంకటేష్, అరుణాచలం,రమేష్, వెంకటేష్ తదితరులు ఉన్నారు.



సర్పంచ్ దంపతులను సన్మానిస్తున్న దృశ్యం

## స్థానిక ఎన్నికల్లో భారీగా పుంజుకున్న బిజెపి

### - బీజేపీ సోషల్ మీడియా జిల్లా కన్వీనర్ పతాంగే విశాల్

**మహబూబ్‌నగర్, డిసెంబర్20,ప్రభాతవార్త:** రాబోయే ఎలక్షన్లో బిజెపి ప్రభుత్వమే ఏర్పడనుందని, ప్రధాని నరేంద్ర మోడీ పాలనకు జనాలు ఆకర్షితులవుతున్నారని అందుకు ఇటీవల వెలువడిన స్థానిక సంస్థల ఎన్నికలే నిదర్శనమని గ్రామాలన్నీ బీజేపీ సోషల్ మీడియా జిల్లా కన్వీనర్ పతాంగే విశాల్ తెలిపారు. కేంద్ర నిధులతోనే అభివృద్ధి చెందుతున్నాయి వీటిని గమనించిన ప్రజలు గ్రామస్థాయిలో బిజెపికి పట్టం కడుతున్నారని చెప్పారు? పాలమూరు ఎంపీ డీకే అరుణ రైల్వే స్టేషన్లో అప్ గ్రేడ్ కొత్త రైల్వే లైన్లతో పాటుబైపాస్‌రోడ్లుపాలమూరు ప్రజలకు అందుబాటులోకి తెచ్చారు. గ్రామీణ స్థాయిలో కేంద్రంపథకాలు అమలవుతున్నాయని డీకే అరుణమ్మ సారథ్యంలో స్థానిక ఎన్నికల్లో బిజెపి ఘన విజ యం సాధించిందన్నార. ఇదే తరహా రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో ఘనవిజయం సాధించి అధికారంలోకి రానుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

## 23న మీ డబ్బు మీ హక్కుపై ప్రత్యేక అవగాహన సదస్సు

**నారాయణ పేట, డిసెంబరు 20 ప్రభాతవార్త :** నారాయణ పేట జిల్లా కేంద్రంలోక్లెయిమ్ చేయని బ్యాంకు పొదుపు సొమ్ము కోసం ఈ నెల 31వరకు ప్రత్యేక డ్రైవ్ కలెక్టర్ కేంద్ర ప్రభుత్వ ఆర్థిక మంత్రిత్వశాఖ పరిధిలోని ఆర్థిక సేవల విభాగం ఆదేశాలకు అనుగుణంగా మీ డబ్బు మీ హక్కు" అనే ఇతి వృత్తంతో క్లెయిమ్ చేయని ఆర్థిక ఆస్తులు (సొమ్ము) సమస్య పరిష్కారానికి చేపట్టిన ప్రత్యేక కార్యక్రమం ఈ నెల 31వ తేదీ వరకు కొనసాగుతుందని జిల్లా ఇన్‌చార్జ్ కలెక్టర్ సంచిత్‌గంగ్వార్ ఒకప్రకటనలో తెలిపారు. క్లెయిమ్ చేయని బ్యాంకు పొదుపు ఖాతాలు, ఇన్సూరెన్స్ ఖాతాలు తదితర ఆర్థిక ఆస్తులను వాస్తవ యజమానులు పొందేందుకు వీలుగా ఆర్బీఐ, సెబీ, ఐఆర్‌డీఏ, బ్యాంకులు సంయుక్తంగా శిబిరాలు నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఈ నెల 23వ తేదీ మంగళవారం పేట జిల్లా కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో ఉదయం 11.00 గంటల నుంచి సాయంత్రం 4.00 గంటల వరకు ప్రత్యేక అవగాహనా శిబిరం నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. బ్యాంకుల్లో 10 సంవత్సరాలకు పైగా క్లెయిమ్ చేయని డిపాజిట్ల వివరాలనుఆర్బీఐ రూపొందించిన ఆర్బీఐ రూపొందించిన యూడ్‌గామ్ వెబ్‌సైట్ ద్వారా క్లెయిమ్ చేయని బ్యాంకు డిపాజిట్ల వివరాలను తెలుసుకోవచ్చని తెలిపారు. క్లెయిమ్ చేయని ఆర్థిక ఆస్తుల వాస్తవ యజమానులు శిబిరంలో సంబంధిత బ్యాంకు శాఖలు, భీమా సంస్థలను సంప్రదించి తమ సొమ్మును పొందవచ్చుని, ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ కోరారు.

## విద్యార్థులకు వైద్య పరీక్షలు



విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న వైద్య బృందం

**బిజినేపల్లి, డిసెంబరు 20 ప్రభాతవార్త:** పాలెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో ఆర్‌బిఎస్‌కే ఆధ్వర్యంలో శనివారం విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. ప్రాథమికోన్నత పాఠశాల కారుకొండ 6,7 తరగతుల విద్యార్థులకు రక్త నమూనాలు సేకరించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు ఆహారపు అలవాట్లు, వ్యక్తిగత పరిశుభ్రతపైఅవగాహన కల్పించారు. ప్రధానోపాధ్యాయులు రామకృష్ణ, ఉపాధ్యాయులు రామకృష్ణ, ఇంద్రాణి, భాగ్యలక్ష్మి, శ్రీకాంత్, లావణ్య, చెన్నమ్మ విద్యార్థిని,విద్యార్థులు పాల్గొన్నారు.

## 50 కేసులు నమోదు

### - మహబూబ్‌నగర్‌లో లీగల్ మెట్రాలజీ అసిస్టెంట్ కంట్రోలర్ తనిఖీలు

**మహబూబ్‌నగర్, డిసెంబర్20,ప్రభాతవార్త:** ఉమ్మడి నల్గొండ, మహబూబ్ నగర్ జిల్లా లీగల్ మెట్రాలజీ అసిస్టెంట్ కంట్రోలర్ సిద్దార్థ కుమార్ పర్యవేక్షణలో శనివారం మహబూబ్ నగర్ నగర పాలక సంస్థ పరిధిలో తనిఖీలు నిర్వహించారు. నల్గొండ జిల్లా లీగల్ మెట్రాలజీ అధికారి వి.శ్రీనివాస్, మహబూబ్ నగర్ జిల్లా లీగల్ మెట్రాలజీ అధికారి పి.రవీందర్,వనపర్తి జిల్లా లీగల్ మెట్రాలజీ అధికారి జి. రవీందర్, యాదాద్రి భువనగిరి జిల్లా లీగల్ మెట్రాలజీ అధికారి కె. వెంకటేశ్వర్లు, నాగర్ కర్నూల్ జిల్లా లీగల్ మెట్రాలజీ అధికారి పి. నాగేశ్వర్ రావు, సిబ్బంది పాల్గొన్నారు. మహబూబ్‌నగర్ పట్టణంలోని రెడీమేడ్, క్లాత్, జ్యువెలరీ షాపులు, మొబైల్ షాపులు, ఆటోమొబైల్, ఎలక్ట్రికల్స్, కిరణా, ఇంజనీరింగ్, హార్డ్‌వేర్, ఎరువులు, ఏజెన్సీలు మొదలైన వాటిలో ప్యాకేజీ కమోడిటీస్‌నోడిక్లరేషన్ రూ.,తయారీ తేదీ, తయారీ చిరునామాలు మొదలైన వాటిపై 50 కేసులు నమోదు చేశారు.

## గిరి ప్రదక్షణ విజయవంతం చేయండి



కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతున్న వీహెచ్‌పి నేత యాదగిరి

**చిన్నచింతకుంట, డిసెంబరు20 ప్రభాతవార్త :** మండలంలోని అమ్మాపురం గ్రామ సమీపంలో వెలసిన పేదల తిరుపతిగా కొలిచే శ్రీ కురుమూర్తి స్వామి గిరి ప్రదక్షిణను విజయవంతం చేయాలని విశ్వహిందూ పరిషత్ పిలుపునిచ్చింది. శనివారం శ్రీకురుమూర్తి దేవస్థాన ఆవరణలో విశ్వహిందూ పరిషత్, భజరంగదళ్ ఆధ్వర్యంలో ముఖ్య కార్యకర్తల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా విహెచ్‌పి జిల్లా అధ్యక్షులు యాదగిరి మాట్లాడుతూ హిందూ సంస్కృతి, సంప్రదాయాలను సంరక్షిస్తూనే ప్రతి హిందువు ఈనెల 31న రెండవసారి చేపట్టబోయే గిరిప్రదక్షిణ పాల్గొనాలని ఆయన తెలిపారు. ఈ గిరి ప్రదక్షణకు జిల్లా నలుమూలల నుంచే కాకుండా చుట్టుపక్కల గ్రామాల నుంచి భక్తులు, యువత, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో విశ్వహిందూపరిషత్ నాయకులు రాచాల జనార్ధన్,శివయ్య,శంకరయ్య,నీలి ఉమామహేశ్వర స్వామి ,కురువ రమేష్, చంద్రయ్య, కొట్టం శ్రీనివాస్‌రెడ్డి, భగవంతురెడ్డి, బొజ్జన్న, భూపాల్‌రెడ్డి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రైతు అవగాహన సదస్సు



**దామరగిద్ద, డిసెంబరు20 ప్రభాతవార్త:** కోరమాండల్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ ఆధ్వర్యంలో దామరగిద్ద మండలం మద్దెలబీడ్ గ్రామంలో రైతు అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది. ఇందులో రైతులకు రబీ సాగుకు కావాల్సిన రసాయన, ఆర్గానిక్, నానో ఎరువుల,గురించి వివరించి సాగుకు తగిన జాగ్రత్తలు కూడా చెప్పడం జరిగింది. ఈ మీటింగ్‌కు కోరమాండల్ కంపెనీ తరుపున జెడ్ఎం సంతోష్ రెడ్డి, బిడియం స్వరూప్, ఎంఒ మంజునాథ్ రెడ్డి, ఆగ్రోనామిస్ట్ శివ అదే విధంగా రవి, జైపాల్ తో పాటు గ్రామ రైతులు పాల్గొనడం జరిగింది.

## ఆహార నాణ్యత తనిఖీలు విస్తృతంగా చేపట్టాలి

(మొదటి పేజీ తరువాయి)

హోటళ్లు, ఐస్ పాయింట్లు, పండ్ల మార్కెట్లలో తనిఖీలు చేయాలని కలెక్టర్ సూచించారు. వివిధ శాఖల ఆధ్వర్యంలో కొనసాగుతున్న 157 ప్రభుత్వ వసతి గృహాలు, అంగన్వాడీ కేంద్రాలకు సరఫరా అవుతున్న ఆహార వస్తువులు, వంటకు వినియోగిస్తున్న సరుకుల నాణ్యతను కూడా పరిశీలించాలన్నారు. జిల్లాలోని చిరువ్యాపారుల వివరాలు సేకరించాలని, ఆహారం తయారు చేయటంలో తీసుకోవాల్సి న జాగ్రత్తలపై వారికి అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేయాలన్నారు. ఆహార వ్యాపారం చేస్తున్న వారు నిబంధనలు పాటించకపోతే, కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఆహారం అమ్మకాలు సాగించేచోట పరిశుభ్రమైన తాగునీరు, నాణ్యమైన ఆహారం వినియోగదారులకు అందజేయాలని, ప్రభుత్వ, ప్రైవేటు సంస్థల ఆధ్వర్యంలో కొనసాగుతున్న ఆహారతయారీ కేంద్రాల్లో నాణ్యత ప్రమాణాలు పాటించాలన్నారు. వంట గదులు, వాష్ ఏరియా పరిశుభ్రంగా ఉంచాలని, వీధి వ్యాపారులకు ఆహార భద్రతపై అవగాహన కల్పించే పలు కార్యక్రమాలు చేపట్టాలన్నారు. వచ్చే సమావేశం నాటికి జిల్లాలో ఎన్ని హోటళ్లకు లైసెన్సులు ఉన్నాయని ఏ ఏ స్థాయిలో లైసెన్సులు ఉన్నాయో పూర్తి నివేదికలు అందజేయాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ పి అమరేందర్, ఉమ్మడి జిల్లా ఫుడ్ అధికారి ఆనంద్ రావు, డీఈఓ రమేష్ కుమార్, డిఎంహెచ్వోఓ డాక్టర్ రవి కుమార్, డిటి డబ్ల్యూఓ ఫిరంగి, ఫుడ్ ఇన్‌స్పెక్టర్లు శ్రీలత, నీలిమ, తదితరులు పాల్గొన్నారు.

## కేటీఆర్‌ను కలిసిన నాగర్‌దొడ్డి గ్రామ సర్పంచ్

**మల్దకల్ డిసెంబర్ 20, ప్రభాతవార్త:** గద్వాల నియోజకవర్గం, మల్దకల్ మండలం, నాగర్ దొడ్డి గ్రామ సర్పంచ్ వెంకటేశ్వరమ్మ సత్తన్న శనివారం ఉదయంహైదరాబాదులోని కేటీఆర్‌నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. గడచిన రెండవ విడతలో స్థానిక సంస్థల ఎన్నికలలో మల్దకల్ మండలంలోని నాగర్‌దొడ్డి గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ నుంచి భారీ మెజార్టీతో సర్పంచుగా వెంకటేశ్వరమ్మ గెలవడంతో సర్పంచ్ వెంకటేశ్వరమ్మ భర్త సత్తన్న శనివారం రోజు బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ను మర్యాదపూర్వకంగా కలిసి ఇక్కడ సమస్యలను కేటీఆర్ కు వివరించినట్లు ఆయన తెలిపారు. బిఆర్ఎస్ పార్టీ తరఫున సర్పంచ్‌గా గెలిచినందుకు వెంకటేశ్వరమ్మ సత్యన్నను కేటీఆర్ అభినందించారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు డాక్టర్ కురువ విజయ్ కుమార్ తదితరులు ఉన్నారు.

## పిడిఎస్‌యు రాష్ట్ర మహాసభను జయప్రదం చేద్దాం

**అయిజ డిసెంబర్ 20, ప్రభాతవార్త:** జనవరి 5,6,7 తేదీల్లో వరంగల్ జిల్లాలో నిర్వహించబోయే పి డి యస్ యు రాష్ట్ర 23వ మహాసభల జయప్రదం కోరుతూ శనివారం మండల కేంద్రంలో సాయి తేజ ఒకేషనల్ జూనియర్ కళాశాలలో వాల్ పోస్టర్లు విద్యార్థి నాయకులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వరంగల్ జరగబోయే రాష్ట్ర మహాసభలను విజయవంతం చేసేందుకై ప్రతి ఒక్క విద్యార్థి నాయకులు పెద్ద సంఖ్యలో హాజరై జయప్రదం చేయాలని విద్యార్థి నాయకులను కోరారు అలాగే రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులకు అందించే స్కాలర్‌షిప్ల తదితర విద్యా సమస్యలపైసభలో చర్చించనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో పిడియస్‌యు గద్వాల్ జిల్లా అధ్యక్షులు హాలింపాష కార్యదర్శి వెంకటేష్, విరప్రతాప్, విజయ్, అజయ్, రామాంజినేయులు, శేఖర్, రాకేష్, రామ్, షబానా, మాలతీ, బీమేశ్వరి, కావ్య, ముస్తక్ తదితరులు పాల్గొన్నారు.

## గణిత పరీక్షలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులు

**నారాయణ పేట, డిసెంబరు20 ప్రభాతవార్త:** నారాయణపేట జిల్లా బిజ్వార్ గ్రామంలో ప్రముఖ గణిత శాస్త్రవేత్త శ్రీనివాస రామానుజన్ జయంతి డిసెంబర్ 22 సందర్భంగా తెలంగాణ గణిత ఫోరం ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం నిర్వహించే గణిత ప్రతిభా పరీక్షలో భాగంగా శనివారం మండల స్థాయి పరీక్షను మండల కేంద్రంలోని బాలికల ఉన్నత పాఠశాలలో నిర్వహించి, విజేతలను జిల్లాస్థాయి పోటీలకు ఎంపిక చేసినట్లు మండల గణిత ఫోరంఇంఛార్జి ఆనంద్‌తెలిపారు. ఈ పరీక్షను మండల విద్యాధికారి మాధవి ప్రారంభించారు. గణితంపై విద్యార్థుల్లో ఆసక్తిని పెంపొందించడమే ఈ పరీక్షల ముఖ్య ఉద్దేశమని నిర్వాహకులు తెలిపారు. మండలం విజేతలు వివిధ గ్రామాలకు చెందిన పూజా, గీత, మోహన్ ఎంపికయ్యారు. ఈ కార్యక్రమంలో గణిత ఉపాధ్యాయులు వెంకట్ రెడ్డి, ప్రేమకుమారి, గోపాల్, కిషోర్ కుమార్, స్వప్న, దీపలక్ష్మి, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## ఆంజనేయ స్వామికి ప్రత్యేక పూజలు

**ధన్వాడ, డిసెంబరు 20 ప్రభాతవార్త:** శనివారం ధన్వాడ మండలంలోని యంనోనిపల్లి గ్రామపంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధించిన సందర్భంగా పార్టీ నాయకులు, కార్యకర్తలు గ్రామంలోని శ్రీ ఆంజనేయ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆంజనేయ స్వామికి మొక్కులు తీర్చుకుంటూ, టెంకాయలు కొట్టి భక్తిశ్రద్ధలతో పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో నూతనంగా ఎన్నికైన సర్పంచ్ బి.నాగేష్, ఉప సర్పంచ్ నక్క మ్ముతి సిద్ధప్పతో పాటు వార్డు మెంబర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలుపాల్గొన్నారు. ముఖ్యంగా బోయ నర్సిలు, నర్సింలు, బి.రమేష్, చంద్రకాంత్, బి.అశోక్, నవాబు, కురువ సిద్ధప్ప, కృష్ణయ్య తదితరులు పెద్ద సంఖ్యలో హాజరై విజయోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. గ్రామ ప్రజల ఆశీర్వాదంతో సాధించిన ఈ విజయాన్ని అభివృద్ధి కార్యక్రమాలకు ఉపయోగిస్తామని కాంగ్రెస్ నాయకులు ఈ సందర్భంగా తెలిపారు. గ్రామ అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలులో ప్రజలతో కలిసి ముందుకు సాగుతామని వారు స్పష్టం చేశారు.

## రిపోర్టర్లపై నమోదు చేసిన కేసులను తక్షణమే ఉపసంహరించుకోవాలి

**మద్దూరు, డిసెంబరు 20 ప్రభాతవార్త :** నారాయణపేట జిల్లా కేంద్రంలోని బస్ డిపో ఎదుట విద్యార్థుల రాస్తారోకో కవరేజ్ చేయడానికి వెళ్లిన రిపోర్టర్ రాజేష్‌తో పాటు మరో రిపోర్టర్ శంకర్‌పై బస్ డిపో అధికారులు కేసులు నమోదు చేసిన సందర్భంగా ఖండిస్తూ, మద్దూరు జర్నలిస్టుల సంఘం (టియుడబ్ల్యు ఐజేయు) ఆధ్వర్యంలో శనివారం మద్దూరు డిప్యూటీ తహశీల్దార్ వాసుదేవ్‌కు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా జర్నలిస్టులు సాక్షి అంజయ్య, విజయ్ మాట్లాడుతూ విధులు నిర్వహిస్తున్న రిపోర్టర్లపై కేసులు పెట్టడం మీడియా స్వేచ్ఛకు విరుద్ధమని పేర్కొన్నారు. ప్రజా సమస్యలను ప్రజలకు చేరవేయడం మీడియా బాధ్యత అని, రిపోర్టర్లపై నమోదు చేసిన కేసులను తక్షణమే ఉపసంహరించుకోవాలని వారు డిమాండ్ చేశారు. అలాగే జర్నలిస్టులకు రక్షణ కల్పించాలని, భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండాతగిన చర్యలు తీసుకోవాలనివినతి పత్రంలో కోరారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి మద్దూరు జర్నలిస్టులు షబ్బీర్, శ్రీనివాస్ గౌడ్, రాఘవేందర్, రమేష్‌రెడ్డి, గోపాల్, కమ్రుద్దీన్, నూరు మహ్మద్ పాల్గొన్నారు.

## మాంటిస్సోరి స్కూల్ సైన్స్ ఫెయిర్ ప్రారంభోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే విజయుడు

**గద్వాల టౌన్ డిసెంబర్ 20, ప్రభాతవార్త:** అలంపూర్ మున్సిపాలిటీ కేంద్రంలో ఉన్న మాంటిస్సోరి పాఠశాలలో సైన్స్ ఫెయిర్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి అల్లంపుర్ ఎమ్మెల్యే విజయులు, జిల్లా విద్యాధికారి విజయలక్ష్మిలు ముఖ్యతిదులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఈసారి సైన్స్ ఫెయిర్ లో విద్యార్థులచే మనోహరమైన ప్రాజెక్టులను నిర్వహించారన్నారు. అలాగే భవిష్యత్ తరాలకు సైన్స్ ఫెయిర్ నాంది పలికింది అని కొనియాడారు. ప్రతి విద్యార్థిని ప్రోత్సహించి శాస్త్రీయ ఆలోచనలను, ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించేందుకు ఈ సైన్స్ పెయిర్ ఉపయోగపడుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ కే.ఎన్.వి.రవిప్రకాష్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## కుటుంబ సమేతంగా అమ్మవారిని దర్శించుకున్న ఆర్బిఐ డిప్యూటీ గవర్నర్

**ఇటిక్యాల డిసెంబర్ 20, ప్రభాతవార్త:** అల్లంపూర్ పట్టణంలో వెలసిన 5వ శక్తి పీఠం జోగులాంబ అమ్మవారి బాల బ్రహ్మేశ్వర స్వామి ఆలయాన్ని శనివారం ఆర్బిఐ డిప్యూటీ గవర్నర్ టి.రవిశంకర్ కుటుంబ సమేతంగా దర్శించుకుని ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.

# యువతలో క్రీడాస్ఫూర్తిని పెంపొందించాలి

- వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి



డబ్ల్యూపిఎల్ ట్రోఫీ జెర్సీ లాంచింగ్ కార్యక్రమంలో పాల్గొన్న కలెక్టర్, నిర్వాహకులు

**వనపర్తి, డిసెంబరు 20 ప్రభాతవార్త:** వింగ్స్ క్రికెట్ క్లబ్, వనపర్తి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వనపర్తి ప్రీమియర్ లీగ్ (డబ్ల్యుపిఎల్) – సీజన్ 6కు సంబంధించిన జెర్సీ లాంచింగ్, ట్రోఫీ లాంచింగ్ కార్యక్రమం అత్యంత వైభవంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ముఖ్య అతిథిగా పాల్గొని, ఆటగాళ్ల జెర్సీలను విజేతల ట్రోఫీని ఘనంగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, గ్రామీణ పట్టణ యువతలో క్రీడాస్ఫూర్తిని పెంపొందించడంలో ఇలాంటి టోర్నమెంట్లు కీలక పాత్ర పోషిస్తాయని పేర్కొన్నారు. క్రీడలు శారీరక దృఢత్వంతో పాటు క్రమశిక్షణ, నాయకత్వ లక్షణాలను పెంపొందిస్తాయని అన్నారు. వింగ్స్ క్రికెట్ క్లబ్ సభ్యులు మాట్లాడుతూ, వనపర్తి జిల్లాలో క్రికెట్‌కు ప్రత్యేక గుర్తింపు తీసుకురావడమే లక్ష్యంగా డబ్ల్యుపిఎల్ టోర్నమెంట్‌ను ప్రతి ఏడాది ఘనంగా నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ సీజన్‌లో ప్రతిభావంతమైన ఆటగాళ్లు పాల్గొని అభిమానులకు ఉత్సాహభరితమైన మ్యాచ్‌లు అందించనున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో క్లబ్ నిర్వాహకులు, ఆటగాళ్లు, క్రీడాభిమానులు, ప్రముఖులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## గవర్నర్ పర్యటనకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి : జిల్లా కలెక్టర్



మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి

**వనపర్తి, డిసెంబరు 20 ప్రభాతవార్త:** రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ డిసెంబర్ 23వ తేదీన వనపర్తి జిల్లా పర్యటనకు వస్తున్నందున అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. శనివారం కలెక్టరేట్‌లోని కాన్ఫరెన్స్ హాల్లో ఈనెల 23వ తేదీన గవర్నర్ పర్యటనకు సంబంధించి జిల్లా కలెక్టర్ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ ఈనెల 23వ తేదీన 3.30 గంటలకు రాష్ట్ర గవర్నర్ జిల్లా పర్యటనకు విచ్చేస్తున్నట్లు తెలిపారు. గవర్నర్ పర్యటనకు అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. జిల్లాలోని వివిధ రంగాలకు చెందిన ప్రముఖులతో ముఖాముఖీలో పాల్గొంటారని, అలాంటి వారిని గుర్తించి అందుకు తగ్గ ఏర్పాట్లు చేయాలని చెప్పారు. కార్యక్రమానికి జిల్లాలోని ప్రముఖులను ఆహ్వానించాలని ఆర్డీవోకు సూచించారు. ప్రోటోకాల్, బందోబస్తు, స్టాళ్ల సందర్శన, డయాస్, సౌండ్ సిస్టం, కరెంట్ సరఫరా ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూసుకోవాలన్నారు. విద్యార్థులతో సాంస్కృతిక ప్రదర్శనలు ఏర్పాటు చేయాలని జిల్లా విద్యాశాఖ అధికారికి ఆదేశించారు. జిల్లా ప్రొఫైల్ తో పాటు వివిధ రంగాల్లో జిల్లా సాధించిన అభివృద్ధి గురించి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చేందుకు ఏర్పాటు చేయాలని సూచించారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ ఖీమ్య నాయక్, డీఎస్పీ వెంకటేశ్వర్లు, ఆర్డీవో సుబ్రహ్మణ్యం, డిఆర్డిఓ ఉమాదేవి, డీఎంహెచ్ఓ సాయినాథ్ రెడ్డి, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## 22న మాక్ డ్రిల్

- లోతట్టు ప్రాంతాల ప్రజలకు అవగాహన
- ఆస్తి, ప్రాణ నష్టం జరగకుండా విపత్తుల నిర్వహణపై శిక్షణ
- స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్



వీసీలో మాట్లాడుతున్న శివేంద్ర ప్రతాప్

**మహబూబ్‌నగర్ బ్యూరో, డిసెంబర్20, ప్రభాతవార్త:** భారీ వర్షాలు, వరదలు కారణంగా లోతట్టు ప్రాంతాలు జలమయం కావడం, చెరువులు పొంగి ప్రవహించడం వలన ఆస్తి, ప్రాణ నష్టం జరగకుండా విపత్తుల నిర్వహణపై ఈ నెల 22న జాతీయ, రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ ఆదేశాలననుసరించి జిల్లాలో 6 ప్రదేశాలలో మాక్ డ్రిల్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్ తెలిపారు. ఈ నెల 22న నిర్వహించనున్న మాక్ డ్రిల్ నిర్వహణపై జిల్లా కలెక్టర్ కార్యాలయంలో వి.సి.కాన్ఫరెన్స్ హాల్‌లో రెవెన్యూ, పోలీస్, అగ్నిమాపక, ఇరిగేషన్, వైద్య ఆరోగ్య శాఖ, ఆర్ బి ,పరిశ్రమల శాఖ అధికారులతో సమావేశం నిర్వహించి తగిన ఏర్పాట్లు చేయాలని ఆయన సూచించారు. స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్ మాట్లాడుతూ జిల్లాలో జడ్చర్ల ఏరియా ఆసుపత్రిలో వరదల వలన లోతట్టు ప్రాంతాలు జలమయం కావడం, ఆసుపత్రి గ్రౌండ్ ఫ్లోర్ లో వరదలు వస్తే ఏ విధం గా విపత్తు నిర్వహణ చేస్తారు ,కృష్ణ సాగర్ చెరువు లో నీటి మట్టం పెరిగి వ్యక్తి కొట్టుకుపోవడం ,మహబూబ్ నగర్ నగర పాలక సంస్థ పరిధిలో రామయ్య బౌలిలో వర్షం వరద నీరు ఇండ్లలోకి చేయడం, దివిటీ పల్లి లో అమర రాజా బ్యాటరీ కి వెళ్ళే రోడ్డు తెగిపోవడం, మోదెం కుంట చెరువు నీటి మట్టం పెరిగి లోతట్టు కాలనీలు జలమయం కావడం,,కృష్ణ సాగర చెరువు వద్దపశువులు వరదలు సంభవించినప్పుడు చిక్కుకుపోవడం వంటి సంఘటనలు సంభవిస్తే వివిధ శాఖల అధికారులు ఈ విధంగా స్పందించి సహాయక చర్యలు చేపడతారు మాక్ డ్రిల్‌లో చేపట్టడం జరుగుతుందని తెలిపారు. ఈమాక్ డ్రిల్‌లో వరదల సమయంలో తీసుకోవాల్సి న ముందస్తు జాగ్రత్తలు, అత్యవసర పరిస్థితుల్లో రక్షణ చర్యలు, పార సహాయక చర్యలు, ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలింపు, గాయపడిన వారికి తక్షణ వైద్య సేవలు అందించే విధానాలపై ప్రాయోగికంగాఅవగాహన కల్పిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ, పోలీస్, అగ్నిమాపక, ఆరోగ్య, మునిసిపల్, పరిశ్రమల శాఖతో పాటు ఇతర విభాగాల అధికారులు, సిబ్బందిపాల్గొనాలని ఆదేశించారు. అత్యవసర పరిస్థితుల్లో అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాల్సి న అవస రాన్ని దృష్టిలో పెట్టుకుని ఈ మాక్ డ్రిల్ ద్వారా అవగహన కల్పించ నున్నట్లు ఆయన తెలిపారు. ప్రకృతి విపత్తులు లేదా పారిశ్రామిక ప్రమా దాలు సంభవించినప్పుడు ప్రాణనష్టం, ఆస్తినష్టం తగ్గించడమేలక్ష్యంగా ఇటువంటిమాక్ డ్రిల్లుఎంతో ఉపయోగకరమనిఆయన పేర్కొన్నారు. సమావేశంలో అదనపు ఎస్.పి ఎన్.బి.రత్నం, జిల్లా అగ్నిమాపక శాఖ అధికారి కిషోర్, జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి డా.మధు సూదన్ గౌడ్, జిల్లా పరిశ్రమల శాఖ జి.ఎం.యాదయ్య, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి.డా కె.కృష్ణ, ఇరిగేషన్, మున్సిపల్ కమిషనర్ లు, తహశీల్దార్ లు పాల్గొన్నారు.

## పెన్షనర్లకు ఘన సన్మానం

- తెలంగాణ రాష్ట్ర పెన్షనర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహణ



ఉద్యోగులను సన్మానిస్తున్న కోట్ల ప్రశాంత్‌రెడ్డి, ఉద్యోగస్తులు

**జడ్చర్ల, డిసెంబర్ 20, ప్రభాతవార్త:** స్థానిక ఎన్నికల కారణంగా 17 డిసెంబర్ 2025 పెన్షనర్స్ డే కార్యక్రమాన్ని శనివారం రాష్ట్ర విశ్రాంత ఉద్యోగుల అసోసియేషన్ జడ్చర్ల ఆధ్వర్యంలో చేపట్టారు. ఈ మేరకు జడ్చర్లలోని ఏర్పాటు చేసిన సమావేశంలో వారు తమ అనుభవాలను పంచుకున్నారు. ముఖ్యఅతిథిగా స్థానిక ఎస్‌టిఓజి విజయభాస్కర్, 24వ వార్డు కౌన్సిలర్ కోట్ల ప్రశాంత్‌రెడ్డి, మిరియాల వేణుగోపాల్ పాల్గొని 10మంది రిటైర్డ్ ఉద్యోగస్తులను సన్మానించారు. ఈ సందర్భంగా కోట్ల ప్రశాంత్‌రెడ్డి మాట్లాడుతూ రిటైర్డ్ ఉద్యోగుల అనుభవాలు అవసరమని ఆయా కాలనీల అభివృద్ధికి వారు సూచనలు సలహాలు అందించాలని కోరారు. వారి మార్గదర్శకత్వంలో యువనాయకుడిగా తను ముందుకు సాగుతానని చెప్పారు. కార్యక్రమంలో శంకర్ బాబు, కందేరెడ్డి, సత్యనారాయణరెడ్డి, జమీలబేగం, ఆశీర్వాదం, ఇమాముద్దీన్ ,సిరాజుద్దీన్, తిరుపతిరెడ్డి పాల్గొన్నారు. సన్మాన గ్రహీతలు అసోసియేషన్ అధ్యక్షుడు నయాముద్దీన్, జనరల్ సెక్రెటరీ బుచ్చిరెడ్డి పాల్గొన్నారు. కందే రెడ్డి, బిజగం గోపాల్, జంగయ్య, నర్సింలు, బజానకమ్మ కృష్ణయ్య శ్రీ మైకల్, మనోహర్, సత్తార్ ఉన్నారు.

## సింగిల్ యూజ్ ప్లాస్టిక్‌ను పూర్తిగా నివారించండి

**మున్సిపల్ కమిషనర్, ట్రైని కలెక్టర్ ప్రణయ్ కుమార్**

**మక్తల్ టౌన్, డిసెంబరు 20 ప్రభాతవార్త :** మక్తల్ పట్టణ పురపాలక సంఘం మున్సిపల్ కమిషనర్‌గా విధులు స్వీకరించిన ట్రైనీ కలెక్టర్ ప్రణయ్ కుమార్ మక్తల్ మున్సిపాలిటీలోని అన్ని విభాగాలపై సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో మాట్లాడుతూ సింగిల్ యూస్ ప్లాస్టిక్ ను పూర్తిగా నివారించకుంటే కఠిన చర్యలు తప్పవని మున్సిపల్ కమిషనర్ ట్రైనీ కలెక్టర్ ప్రణయ్ కుమార్ హెచ్చరించారు. మున్సిపాలిటీలో జరుగుతున్న పరిపాలనా పనులు, అభివృద్ధి కార్యక్రమాలు, పారిశుద్ధ్య నిర్వహణ, ఆదాయ వసూలు, ప్రజా సమస్యల పరిష్కారం అంశాలతో పాటు సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వినియోగ నియంత్రణ అనే ప్రధాన అంశంపై విస్తృతంగా చర్చ జరిగింది. సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వినియోగాన్ని పూర్తిగా నివారించేందుకు కఠిన చర్యలు తీసుకోవాలని అలాగే ప్రకటనల పై విధించబడే ఫీజుల విషయంలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని కమిషనర్ సంబంధిత అధికారులకు ఆదేశించారు. అన్ని విభాగాలు సమన్వయంతోపనిచేసి ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని ఆయన సూచించారు. ఈ సమీక్షా సమావేశంలో మున్సిపల్ కమిషనర్, మున్సిపల్ ఏఈ, మున్సిపల్ మేనేజర్‌తో పాటు వివిధ విభాగాల అధికారులు సిబ్బంది అందరూ పాల్గొన్నారు.

## గ్రామాభివృద్ధి లక్ష్యంగా సాగుతాం

- తాగునీటి సమస్య పరిష్కరిస్తా: బల్సురుగొండ సర్పంచ్ ఖాజా మైనొద్దీన్




ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డితో సర్పంచ్ ఖాజామైద్దీన్

**గండీడ్, డిసెంబర్20, ప్రభాతవార్త:** బల్సురు గొండ గ్రామ ప్రజలు తనపై ఎంతో నమ్మకంతో రెండవసారి సర్పంచ్‌గా భారీ మెజార్టీతో గెలిపించారని గ్రామ అభివృద్ధే లక్ష్యంగా ముందుకు సాగుతానని నూతన సర్పంచ్‌గా ఎన్నికైన ఖాజామైనొద్దీన్ తెలిపారు. ఆయన మాట్లాడుతూ ప్రజా సమస్యలపరిష్కారానికి అహర్నిశలు కృషి చేస్తానని, ప్రజల నమ్మకాన్నివమ్ము చేయకుండాకృషి చేస్తానన్నారు. ప్రస్తుతం గ్రామంలో, రెండు తాండాల్లో ఉన్న మంచినీటి సమస్యను పరిష్కరించి, వీధి దీపాల ఏర్పాటు కృషి చేస్తా నని హామీ ఇచ్చారు. గ్రామంలో ఇప్పటివరకు సీసీ రోడ్లు లేని ప్రాంతాల్లో సీసీ రోడ్ల నిర్మాణానికి ప్రభుత్వం నుండి నిధులు తెచ్చి సీసీ రోడ్డు నిర్మిస్తాని ప్రజలకు హామీ ఇచ్చారు. ఇల్లు లేని పేదలకు, అర్హులైన లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్ల మంజూరు కొరకు ఎమ్మెల్యే డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డి, జిల్లా కలెక్టర్‌ను కలిసి గ్రామంలోని పరిస్థితు లను వివరించి ఇల్లు మంజూరుకు నా వంతుగా ప్రయత్నిస్తానని చెప్పారు.

## తాళం వేసిన ఇంట్లో చోరీ

**దామరగిద్ద, డిసెంబరు 20 ప్రభాతవార్త :** దామరగిద్ద మండలం మొగుల్‌మడక గ్రామంలో కోనేపురం వెంకటేష్ తండ్రి ఆశప్ప అనే వ్యక్తి కుటుంబ సభ్యులందరూ తేదీ 18.12. 2025 నాడు కర్ణాటక రాష్ట్రం చింతకుంట గ్రామంలో ఎంగేజ్మెంట్ ఫంక్షన్ ఉన్నందున ఇంటికి తాళం వేసి ఫంక్షన్‌కు వెళ్లారు. మధ్యాహ్నం మూడు గంటల ప్రాంతంలో గుర్తుతెలియని దొంగలు ఇంటి తాళం పగలగొట్టి బీరువా, పెట్టెలో దాచిన తులం బంగారు, 18 తులాల వెండి, అలాగే రూ. 50 వేలు దొంగిలించుకుని పోయారు. ఈ విషయంలో కోనేపురం వెంకటేష్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై రాజు తెలిపారు.



## ఉత్సాహంగా పోటీలు

**నేడు నాగసాల మైనార్టీ గురుకుల పాఠశాల బాలుర 1లో ఫైనల్స్**

**జడ్చర్ల, డిసెంబరు 20 ప్రభాతవార్త:** తెలంగాణ మైనారిటీ గురుకుల రెసిడెన్షియల్ కళాశాల జడ్చర్ల సమీపంలోని నాగసాల వద్ద బాలుర 1లో జోష్3 జిల్లాస్థాయి పోటీలు ఉత్సాహంగా కొనసాగుతున్నాయి. శనివారం రెండవ రోజు కూడా చాలా ఉత్సాహముతో విద్యార్థులు ఆటల పోటీలో పాల్గొన్నారు. వాలీబాల్ అండర్ 14లో మహబూబ్నగర్ బాయ్స్ 1 విన్నర్, అచ్చంపేట బాయ్స్ 2 రన్నరప్ గా నిలిచారు. బాల్ బాడ్మింటన్ అండర్ 19 నాగర్ కర్నూల్ బాయ్స్ వన్ విన్నర్, అచ్చంపేట బాయ్స్ 1 రన్నరప్ గా నిలిచారు. ఖోఖో అండర్ 14 విభాగంలో నారాయణ్ పేట్‌బాయ్స్ విన్నర్ మహబూబ్‌నగర్ బాయ్స్ 3 రన్నరప్‌గా నిలిచారు. ఖోఖో అండర్ 19 లో మహబూబ్నగర్ బాయ్స్1 విన్నర్, నారాయణ పేట రన్నరప్‌గా నిలిచారు. ఇదిలా ఉండగా నేడు ఫైనల్ పోటీలు జరగనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఫైనల్ పోటీల్లో జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి, మైనారిటీ కార్పొరేషన్ చైర్మన్ ఒబెదుల్లా కొత్వాల్ , మైనారిటీ సంక్షేమ అధికారిఆర్ఎల్ సి.ఖాజ బహుద్దీన్, పాఠశాల ప్రిన్సిపల్ పారిజాత మేడం పాల్గొని విద్యార్థులకు బహుమతులు అందజేస్తారని తెలిపారు.

## మండల స్థాయి గణిత టాలెంట్ పరీక్ష

**నర్వ, డిసెంబరు20 ప్రభాతవార్త:** తెలంగాణ గణిత ఫోరం ఆధ్వర్యంలో శనివారం నర్వ మండల స్థాయిలోని అన్ని ఉన్నత పాఠశాలల పదవ తరగతి విద్యార్థులకు గణిత టాలెంట్ టెస్ట్ నిర్వహించారు. ఇందులో ఇంగ్లీష్ మీడియం విభాగంలో మొదటి స్థానం కె.పల్లవి జడ్పీహెచ్ఎస్ నర్వ, రెండవ స్థానం ఎం. నవీన్‌కుమార్ జడ్పీహెచ్ఎస్ పాతర్చెడ్, మూడవ స్థానం కె.మౌనిక జడ్పీహెచ్ఎస్ నర్వ, తెలుగు మీడియం విభాగంలో మొదటి స్థానం త్రివేణి కేజీబీవీ నర్వ, రెండవ స్థానం మమత కేజీబీవీ నర్వ, మూడవ స్థానం అనురాధ కేజీబీవీ నర్వ లు సాధించారు. టాలెంట్ టెస్ట్‌ను మండల విద్యాధికారి బి.రామ్‌రెడ్డి హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా తెలంగాణ గణిత ఫోరం ప్రతినిధులు, మండల ఇంఛార్జిమల్లేష్, ఉపాధ్యాయులు వీరేశ్‌బాబు, రాములు, శైలజ మాట్లాడుతూ ఫోరం ఆధ్వర్యంలో టాలెంట్ పరీక్ష నిర్వహించడం అభినందనీయం అన్నారు. ఇది విద్యార్థుల కృషికి ఉపాధ్యాయుల మార్గనిర్దేశానికి నిదర్శనమని తెలిపారు. ఇలాంటి పోటీలు విద్యార్థుల్లో గణితంపై ఆసక్తిని పెంచి, వారిమేధో వికాసానికి దోహదపడతాయని పేర్కొన్నారు. అనంతరం విజేతలకు బహుమతులు అందజేశారు.

## పాఠశాలలో ఫుడ్ ఫెస్టివల్ సందడి

**మద్దూరు, డిసెంబరు 20 ప్రభాతవార్త:** మండల పరిషత్ ప్రాథమిక ఉర్దూ పాఠశాలలో శనివారం నిర్వహించిన ఫుడ్ ఫెస్టివల్ ఆకట్టుకుంది. ఆహారోత్సవం కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు పలు రకాల ఆరోగ్యకరమైన వంటకాలను ప్రదర్శించి అందరి ప్రశంసలు పొందారు. విద్యార్థులు తాము స్వయంగా తయారు చేసిన వంటకాల్లో ఉపయోగించిన పదార్థాలు, వాటి పోషక విలువలపై వివరించారు. ఆరోగ్యాన్ని అందించే పదార్థాలతో రూపొందిన ఈ ప్రదర్శన సందర్శకులను ఆకర్షించింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు దస్తగిరి, మైపాల్ రెడ్డి, అబ్దుల్ గఫార్, అమీదా బేగం, షబానా, నస్రిన్, సుల్తానా, సనా బేగం తదితర ఉపాధ్యాయులు, విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. పోటీల్లో 6వ తరగతి విద్యార్థి మహమ్మద్ ఫరాన్ ప్రథమ బహుమతి, 9వ తరగతి విద్యార్థిని షహీన్ బేగం ద్వితీయ బహుమతి సాధించారు.

## జర్నలిస్టులపై అక్రమ కేసులు ప్రజాస్వామ్యానికి మచ్చ

**నారాయణ పేట, డిసెంబరు 20 ప్రభాతవార్త :** నారాయణపేట జిల్లాలో ప్రజా సమస్యలపై ప్రశ్నించిన జర్నలిస్టులపై అక్రమంగా నమోదు చేసిన కేసులను తక్షణమే ఎత్తివేయాలని జర్నలిస్టుల సంఘం డిమాండ్ చేసింది. ఈ మేరకుఎస్ఐ, సీఐకి వినతిపత్రం అందజేస్తూ, జర్నలిస్టులపై తప్పుడు కేసులు పెట్టడం ప్రజాస్వామ్య వ్యవస్థపై దాడిగా అభివర్ణించారు. విద్యార్థుల రవాణా సమస్యలపై ప్రశ్నించినందుకే జర్నలిస్టులు, విద్యార్థి సంఘ నాయకులపై కేసులు నమోదు చేయడం అన్యాయమని పేర్కొన్నారు. ఇది ప్రశ్నించే గొంతులను నొక్కే ప్రయత్నమని తీవ్రంగా ఖండించారు. అక్రమ కేసులు నమోదు చేయడానికి బాధ్యులైన నారాయణపేట ఆర్టీసీ డీఎంను తక్షణమే సస్పెండ్ చేసి, ఆమెపై క్రిమినల్ కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. బాధ్యులపై చర్యలు తీసుకోకపోతేరాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు. జర్నలిస్టులు ప్రజా సమస్యలపై ప్రశ్నించడం వారి విధి అని, దానిని నేరంగా చిత్రీకరించడం సహించబోమని స్పష్టం చేశారు. జర్నలిస్టుల స్వేచ్ఛను కాపాడాలని, అక్రమ కేసులను వెంటనే ఉపసంహరించుకోవాలని ఎస్ఐ, సీఐని కోరారు. ఈ కార్యక్రమంలో పలువురు జర్నలిస్టుల సంఘం నాయకులు నారాయణరెడ్డి, ఆనంద్ గౌడ్, రఘుగణప, విష్ణువర్ధన్, శ్రీధర్, హనుమంతు, రవి, సంజు ప్రకాష్, లొట్టి శీను, శ్రీనివాస్, యాదయ్య, టాకీ భగవంతు, వివిధ పత్రిక ప్రతినిధులు పాల్గొన్నారు.

## 108 అంబులెన్స్ సేవలు ప్రజల ప్రాణాలకు భరోసా

**పెబ్బేర్, డిసెంబరు 20 ప్రభాతవార్త :** వనపర్తి జిల్లాలో అత్యవసర వైద్య సేవల వ్యవస్థను మరింత బలోపేతం చేస్తూ 108 అంబులెన్స్ సేవలు ప్రజల ప్రాణ రక్షణలో కీలక పాత్ర పోషిస్తున్నాయి. జిల్లాలో ప్రస్తుతం మొత్తం 13 (పదమూడు) 108 అంబులెన్‌లు 24 గంటల పాటు నిరంతర సేవలందిస్తూ, రోడ్డు ప్రమాదాలు, గుండెపోటు, స్ట్రోక్, తీవ్రమైన గాయాలు, ఎల్పి కేసులు, ఆకస్మిక అనారోగ్యాలు వంటి అత్యవసర పరిస్థితుల్లో వేగంగా స్పందిస్తున్నాయి. గ్రామీణ ప్రాంతాలు, మారుమూల మండలాల నుంచీ పట్టణ ప్రాంతాల వరకూ ప్రతి మూలకు ఈ సేవలు అందుబాటులో ఉండటం విశేషం. ఈ సందర్భంగా 108 వనపర్తి జిల్లా మేనేజర్ మెహబూబ్ మాట్లాడుతూ ప్రజల ప్రాణాలే మా సేవల ప్రధాన లక్ష్యం. అత్యవసర పరిస్థితుల్లో ఒక్క నిమిషం కూడా చాలా విలువైనది. అందుకే ప్రతి కాల్‌ను అత్యంత బాధ్యతగా తీసుకుని, అంబులెన్స్‌లు వేగంగా చేరేలానిరంతరం పర్యవేక్షణ చేస్తున్నాం” అని తెలిపారు. అలాగే ఆయన మరో మాటగా గ్రామం అయినా, పట్టణమైనా, మారు మూల ప్రాంతమైనా –ప్రజలకు సమయానికి వైద్యం అందించడమే మా బాధ్యత. ప్రభుత్వ సహకారం జివికె ఈఎంఆర్ఐ ఆధ్వర్యంలో 108 సేవలు ప్రజలకు అంకితభావంతో కొనసాగుతున్నాయని అన్నారు. వనపర్తి జిల్లాలో 108 అంబులెన్స్ సేవలు నేడు కేవలం ఒక అత్యవసర సేవగా కాకుండా, ప్రజల నమ్మకంగా, ప్రాణాలను కాపాడే భరోసాగా నిలిచాయని అధికారులు పేర్కొన్నారు. అత్యవసర పరిస్థితుల్లో ప్రజలు ఎలాంటి ఆలస్యం చేయకుండా వెంటనే 108 నంబర్‌కు కాల్ చేయాలని వారు విజ్ఞప్తి చేస్తున్నారు.

## నేషనల్ పోటీలకు అల్లీపూర్ క్రీడాకారుడు ఎంపిక

**చిన్న చింతకుంట, డిసెంబరు20 ప్రభాతవార్త:** సౌత్ జోన్ ఇంటర్ యూనివర్సిటీ నేషనల్ పోటీలకు అల్లిపూర్ క్రీడాకారుడు కార్తీక్ ఎంపికయ్యారు. శనివారం జిల్లా కేంద్రంలోని పాలమూరు యూనివర్సిటీలో సౌత్ జోన్ ఇంటర్ యూనివర్సిటీ షటిల్ బాడ్మింటన్ పోటీలను నిర్వహించారు. ఈ పోటీల్లో అల్లిపూర్ గ్రామానికి చెందిన కార్తీక్ జిల్లా కేంద్రంలో ఆదర్శ డిగ్రీ కాలేజీలో చదువుతూ ఈ పోటీల్లో పాల్గొన్నారు. షటిల్ బాడ్మింటన్‌లో పాల్గొని మూడు వరసగా జట్లతో తలపడి గెలుపొందారు. ఈ పోటీల్లో గెలుపొందిన విజేతలు ఆంధ్రప్రదేశ్‌లోని కేఎల్ఈఎఫ్ డీమ్డ్ యూనివర్సిటీలో జరగబోయేసౌత్‌జోన్ ఇంటర్ యూనివర్సిటీ నేషనల్స్ పోటీలకు ఎంపికయ్యాడని నిర్వాహకులు తెలిపారు.

## జోగులాంబ గద్వాల జిల్లాలో నేడు కల్వకుంట్ల కవిత పర్యటన

**గద్వాల టౌన్‌డిసెంబర్ 20, ప్రభాతవార్త:** జోగులాంబ గద్వాల జిల్లాలో నేడు తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత పర్యటించనుంది. రెండు రోజుల పాటు జనం బాట కార్యక్రమంలో భాగంగా పెండింగ్ ప్రాజెక్టుల సందర్శన, రైతులతో ముఖాముఖి కార్యక్రమాలు చేపట్టనున్నారు. ఆదివారం ఉదయం బీచుపల్లి క్షేత్రంలో ఆంజనేయ స్వామి దర్శనంతో పర్యటన ప్రారంభించి అనంతరం అలంపూర్ ప్రభుత్వ ఆసుపత్రి సందర్శనలో రోగుల సమస్యలపై సమీక్ష జరపనున్నారు. మధ్యాహ్నం అలంపూర్ జోగులాంబ దేవి దర్శనం అనంతరం తుమ్మిళ్ల ఎత్తిపోతల పథకంలోని పెండింగ్ పనులపై క్షేత్రస్థాయి పరిశీలన చేయనున్నారు. సాయంత్రం ఐజలో పత్తి రైతులతో భేటీ అయి పంట దిగుబడి, మద్దతు ధరపై చర్చ. గద్వాల నియోజక వర్గంలోని చేనేత కార్మికులతో ప్రత్యేక సమావేశం. రాత్రి ధరూర్ మండలం గుడ్డెందొడ్డిలో బస చేస్తారు. సోమవారం ఉదయం నెట్టంపాడు ప్రాజెక్టు సందర్శన చేసి అనంతరం గట్టు లిఫ్ట్ ఇరిగేషన్ పనుల పరిశీలన చేయనున్నారు. మధ్యాహ్నం గద్వాల నియోజకవర్గ రైతులతో ముఖాముఖి కార్యక్రమం ఉంటుందని తెలిపారు. సాయంత్రం గద్వాల మండలం లోని చేనేత పార్కు సందర్శన, కార్మికుల సాధకబాధకాలపైచర్చలు జరిపి అనంతరం హైదరాబాద్‌కు తిరుగు ప్రయాణం చేయనున్నారు. జిల్లాలో సాగునీటి ప్రాజెక్టుల ప్రస్తుతపరిస్థితిని ప్రత్యక్షంగా పరిశీలించి, రైతులు–కార్మికుల సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లేందుకే ఈ పర్యటనను చేపట్టినట్లు నడిగడ్డ హక్కుల పోరాట సమితి అధ్యక్షుడు గొంగళ్ల రంజిత్ కుమార్ తెలిపారు.